24.3.55

నాలుగు పేజీలు ఐ. జి. 0—1—0

గోలకొండ పత్రిక
సంవత్సరచందా వి.పి. రు. 25—0—0
ఆరుమాసాల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.
మే నేజరు
గోలకొండ పత్రిక

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 24-3-55 గురువారం

స్థాపితము 1925
రిజిస్టర్డు H నెం. 45
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.
సంపుటము 8
సంచిక 67

100717

భారతీయ పత్రికావ్రతినిధివర్గం

బొంబాయి, మార్చి 23

తూర్పుఆసియా ప్రభుత్వ ఆహ్వానంపై తూర్పుదేశ పరిశీలనార్థం ఏర్పడిన భారతీయపత్రికా ప్రతినిధివర్గం నేడు స్వదేశానికి తిరిగివచ్చినది. ఈ ప్రతినిధివర్గంలో పదకొండు మంది సభ్యులుకలరు.

తూర్పులో ఈప్రతినిధివర్గం చారిత్రక రాజకీయప్రాముఖ్యత గల స్థలాలను ఫ్యాక్టరీలను, సైనిక యూనిట్లను భూనంస్కరణ ప్రాజెక్టులను వీక్షించినది. (యు పి ఐ.)

వైద్య ప్రజారోగ్య శాఖల డిమాండ్లకు అసెంబ్లీ ఆమోదం

ప్రజారోగ్యాన్ని పెంపొందించుటలో రాష్ట్ర ప్రభుత్వ ప్రగతి

హైద్రాబాద్, మార్చి 23

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు వైద్యసౌకర్యాల ఇనుమడింప చేయదలుస్తున్నదని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచదలచే స్కీముల నవాబ్ మెహదీనవాజ్ జంగ్ నేడు పేర్కొన్నారు.

వైద్య ప్రజారోగ్యశాఖల బడ్జెటు డిమాండ్లపై అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ వీరు ప్రభుత్వం క్రమంగా ఈ శాఖలపై ఎక్కువ మొత్తాల వ్యయపరుస్తున్నదని సవివరంగా తెలియచేశారు.

1955-56 సంవత్సరంలో క్షయ రోగస్తులకు గృహంచికిత్సా సౌకర్యాల జిల్లాలకు వర్తింప చేయుట, జిల్లా ముఖ్య పట్టణములలో విద్యుచ్ఛక్తి సౌకర్యము కలదోట ఎక్సరేప్లాంట్లస్థాపించుట, మరుసటి ఆదర్శవైద్య ఆరోగ్య కేంద్రముల ఏర్పరచుటకు హైదరాబాద్ ప్రభుత్వం సంకల్పిస్తున్నదని వైద్య ప్రజారోగ్య గ్రామపునర్నిర్మాణ మంత్రి నవాబ్ మెహదీనవాజ్ జంగ్ తమశాఖ డిమాండ్లపై అసెంబ్లీలో జరిగినచర్చకు సమాధానమిస్తూ తెలిపారు. ఆదర్శ వైద్య ఆరోగ్య కేంద్రాలు మూడున్నవి. ఇరువది ఆరుగురు గ్రామాల కొకడివొప్పున ఏర్పరచబడగలవు. ఈ శాఖల బడ్జెటు డిమాండ్లు రు. 24585922 క్షయ ప్రతిపత్రాలు ప్రతిపాదించిన కోతితో శాసనాలు తొలగింపబడుటమో ఓటుకు పెట్టగా, వీగిపోవడమో జరిగినది.

నవాబ్ మెహదీనవాజ్ జంగ్ వైద్య ప్రజారోగ్య శాఖ రాష్ట్ర ప్రజలకు వైద్యసదుపాయాల అధికంగా సమకూర్చుటలో సాధించిన అభివృద్ధితగు వివరాలు అంకెలిస్తూ సమీక్షించారు. డాక్టర్లు, నర్సులు వైద్యశాలలు పడకల సంఖ్య పెరిగినదని ఒక సంవత్సరానికి ఒక సంవత్సరం ఈ శాఖలపై ప్రభుత్వ వ్యయం క్రమంగా పెంచబడుతున్నదని అన్నారు.

రాష్ట్రంలో బిసిజి కాల ఉద్యమం తీవ్రతరం చేయబడినదని వచ్చే అయిదు సంవత్సరాలలో 20 సంవత్సరాలలోపు వారందరికీ ఈ బీ కాలు తీయబడగలవని వీరు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో మరొక క్షయ చికిత్సాలయ త్వరలో తెరవబడగలదని, భారత ప్రభుత్వం మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయంతో అదనపులలో నివసించే ఎనమిది మందికి యాన్ వ్యాధికి వ్యతిరేకం గాదికిత్సచేయబడినదని తెలుపుతూ వైద్య ఆరోగ్యమంత్రి తమ విభాగం పేర్కొన్నారు.

"ప్లేగు పూర్తిగా నిర్మూలింపబడినది. కలరా మశూచి వ్యాధులు అదుపులోనికి తేబడినవి- కూనూర్ మంచి హయిదరాబాద్కు భారతజాతీయఆహార పోషక నివువలపరిశోధనసంస్థ కూర్చబడినది. దీనికివ్వవంతభవనాన్ని నిర్మించుటకు కేంద్రప్రభుత్వం రు 7లక్షల గ్రాంటు చేసినది. నిర్మాణ పనులు ప్రారంభమైనవి- పిల్ 7వ తేదీన భారతసాంఘిక సేవా సంఘమందు రేడియం ఇన్స్టిట్యూట్ కేన్సర్ హాస్పిటాల్కు ప్రభుత్వం తీసుకొనగలదు. సికింద్రాబాద్ ఇఎస్ఐ ఆస్పత్రిని విస్తృతం చేయుచున్నది. ఆర్థికఇబ్బందులు లేకపోతే వచ్చే సంవత్సరం హోమియోపతి కళాశాల హయిదరాబాదు నగరంలో ఏర్పరచబడగలదు. ఎల్-ఎం-అండ్ ఎస్-డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టవచ్చును- ఆర్థిక అవకాశాలనుబట్టి విస్తృతవైద్యకళాశాలను విస్తృతంచేయవచ్చును-పాశ్చాత్య పారిపదకపై ఇంకొకవైద్యకళాశాల ఏర్పరచవలెనని కోరుట గూడా ఆలోచించవలసినదే నాకలంపు"

"ప్రభుత్వం ఆయుర్వేద యూనానీ వైద్యవిధానాల విరుద్ధోత్సాహ పరచదలచడంలేదు ఈదేశీయ వైద్యవిధానాలకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహమివ్వ ప్రయత్నిస్తున్నది. తొలిరెండేళ్లలో ఒక మూలికల వనాన్ని ఏర్పరచుటకు హయిదరాబాదు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదికూడా-నర్దార్ మహల్లో ఆయుర్వేదకళాశాలను ఉంచుటకు సరఫ్ ఖాన్తో సంప్రదింపులు జరుపబడుతున్నవి- ఆయుర్వేదాన్ని ప్రోత్సహించుటకు యోగ్యతగల వైద్యులకు ప్రభుత్వం గ్రాంట్లు ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నది-

రాజధానికి అనుబంధంగా గల వైద్యశాల మూడునెలల కిత్రమే ఎత్తివేయబడి దాని సామాగ్రి ఇతర వైద్యశాలలకు ఇవ్వబడినది. గ్రామీణప్రాంతాలకు వైద్యసౌకర్యాల ఇనుమడింపచేయుటకు ప్రభుత్వం అధికంగా అభిలషిస్తున్నది ఈ ఉద్దేశంతోనే ఎక్కువగా డాక్టర్లు సిద్ధం చేయబడుతున్నారు- వైద్యకళాశాలలోఈసంవత్సరంవిద్యార్థులసంఖ్య 80నుండి మూడికి పెంచబడినది-వైద్యశిక్షణను ఇచ్చుటకై ప్రయివేటుసంస్థలు ఏర్పరచబడుటను ప్రభుత్వం ప్రోత్సహించగలదు- నర్సు వృత్తిలో చేరుటకు గ్రామీణ ప్రాంతాలబాలికలు ముందుకు రావలెను-తీవ్రమైనకేసులు పరిశీలించుటకు నిపుణులయిన డాక్టర్లు జిల్లా పర్యటించు ఏర్పాట్లు ప్రభుత్వంచేయ ఉద్దేశిస్తున్నది-

(ఎ-ఎన్ఎస్-యు-పి-ఐ)

హల్లర్లు, షల్లర్లు నిషేధింపబడాలి

బియ్యం దంపుడుపరిశ్రమరక్షణకైఅభ్యర్థన

హైదరాబాద్, మార్చి 23

పప్పులు పట్టడం వల్ల బియ్యంలోని పోషకపదార్థాలునశించి బాలి ఆరోగ్యపు లువ నశించిపోతున్నదని పప్పులు పట్టేహల్లర్లు, షల్లర్లు అటంకాంబాయ్నా ప్రజల ఆరోగ్యాన్ని జీవనాధిక్యగిస్తూ ప్రమాదాన్ని సృష్టిస్తున్నవి బియ్యం దంపుడు పరిశ్రమను మూర్చిదారించుటకు భారత ప్రభుత్వం నేకమెటీముందు గ్రామీణప్రాంతాలలు విన్నవించుకొన్నారు.

పుడు బియ్యం ఉత్పత్తిలను వాణిజ్యపరచు విజయవాడ ఈ కమెటీ దృష్టిస్తూ గ్రామస్థులు బియ్యం దంపుడుపరిశ్రమకు కుటీరపరిశ్రమ గావలసినదనుగ ఇవ్వాలని హోస్పిటాల్ శ్రీ కైగ ప్రజా సంస్థలు దంపుడు బియ్యాన్ని ఉపయోగించాలని కోరు.

పప్పులు ప్రభుత్వ భారీ మరియు గ్రామ పరిశ్రమలబోర్డు బియ్యం దంపకం,పిండి విక్రయదారు పరిశ్రమల కుటీరపరిశ్రమలుగా అభివృద్ధిపరచ నిర్ణయించినది.

బియ్యందంపుడు పరిశ్రమ విచారణ కమెటీ హైదరాబాద్ ప్రభుత్వం మరియు ప్రజాసంస్థలుండి అభిప్రాయాల కోరినది. ముఖ్యమంత్రి వాణిజ్య పరిశ్రమల మంత్రి, ఈ శాఖ డైరెక్టర్ కె. బి. విద్యాసాగర్ రాష్ట్ర భారీమరియు గ్రామపరిశ్రమల సలహాబోర్డు అధ్యక్షులు కె వైద్యనాథన్ కమెటీ కలదినది. ఈ కమెటీ మార్చి 16న హైదరాబాద్కువచ్చి 20వ తేదీ వరకు ఇక్కడ ఉండేఉన్నది. దీని అధ్యక్షులు సి. పి కరుణాకరమీనన్.

(ఎ.ఎన్.ఎస్; యు.పి.ఐ)

భారీ పరిశ్రమల ఆవశ్యకత

ప్రధాని నెహ్రూ వివరణ

అలహాబాద్, మార్చి 23

భారీ పరిశ్రమలు లేనిదే యేదేశమూ అభివృద్ధిచెందజేరదని ఐదుగు దేశమైన భారతదేశం అభివృద్ధి చెందాలంటే భారీపరిశ్రమ లత్యవసరమనీ తుదుధ్యాన్నం స్థానిక విలేకరులతో ఆనంద భవనంలో గోష్ఠి జరుపుతూ ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రజల జీవనస్థాయిని పెంచడమే యీనాటి ప్రధాన సమస్య అంటూ నెహ్రూ అర్థికంగా వెనుకబడిన మన దేశానికి అనేక వస్తువులవసరమనీ అవి భారీ పరిశ్రమలవల్లనే లభిస్తాయనీ దేశస్వాతంత్ర్యాన్ని నిలుపరించుకోడానికి యీ భారీ పరిశ్రమలే ముఖ్యమనీ అన్నారు.

దేశంలోని భూమి, పరిశ్రమలు తదితర వ్యవస్థలన్నీ రాష్ట్రాన్ని అధికం చేయాలి. ప్రజలకు కొనుగోలు శక్తి ఉన్నప్పుడే ఉత్పత్తి అయినవి అమ్ముడు పోతాయి, తిరిగి ఉత్పత్తి సాధ్యమౌతుంది. అందువల్ల ప్రజల కొనుగోలు శక్తి అధికం కేసేందుకు ఉత్పత్తిదాయక స్కీములను చేపట్టాలి అని శ్రీ నెహ్రూ తెలిపారు.

ప్రజల కొనుగోలుశక్తి, నిరుద్యోగ సమస్య మున్నగునవి దృష్టిలో ఉంచుకొని రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ, మీడియం, కుటీర పరిశ్రమలకు బాలిపాలి ప్రాధాన్యం యివ్వబడగలదు నెహ్రూ అన్నారు.

సైకిలుపై అఖిలభారత పర్యటన

మూడు నెలల్లో 3235 మైళ్ళు త్రొక్కిన ఎస్. ఎ. ఖయ్యూం నగరానికి రాక

హయిద్రాబాదు, మార్చి 23

ఈ సంవత్సరం జనవరి 27 వతేదీన సైకిలుపై అఖిల భారతపర్యటన కద్యమించినహాంపియన్ ఎస్.ఎ. ఖయ్యూం ఇప్పటికి 3235మైళ్ళు సైకిల్పైప్రయాణముచేసి నేడు హయిద్రాబాదు చేరాడు.

ఈతడు గుల్బర్గానుండి తన సైకిలు పర్యటనను ప్రారంభించి పూనా, సోలాపూర్, బొంబాయి మాలెగాం, ఆగ్రారోడ్, చాలీసగాం మున్నగు నగరాలమీదుగా కొరంగాబాద్, నాందేడ్, నిజామాబాదులను చూచుకుంటూ ఇక్కడికివచ్చాడు.

7 నెలల్లో అతడు అఖిలభారత పర్యటన పూర్తి చేయగలడట. అఖిల భారత సైకిల్పర్యటనకుగించి అతడు ప్రస్తావిస్తూ ప్రపంచపర్యటన ప్రారంభించదలుస్తున్నాడు.

[ఎ. ఎన్. ఎస్]

రైల్వే దొంగతనాల తగ్గుదల

1953, 54 సంవత్సరాలోని వివరాలు

సికింద్రాబాదు, మార్చి 23

సెంట్రల్రైల్వే సికింద్రాబాదు డివిజన్ పోలీసులకృషివల్ల నేరాలు తగ్గుముఖంపట్టాయి.

1953 లో దొంగిలింపబడిన ఆస్తి విలువ రు. 134912-3-2 అయితే 1954 లో చోరీ అయిన ఆస్తి విలువ రు- 181072-3-8 లు. ఇందులోదొరికిన ఆస్తి విలువ వరుసన రు. 52372-1-0, రు. 78120-2-10 లు ఉండి. 1953 లో రైల్వే పోలీసులకు 2263 నేరాలు, 1954 లో 2170 నేరాలు అందాయి, 788 నేరాలు కనుగొనబడి 691 మందికి 1954లోశిక్షపడింది. 1953 లో ఒక్క హత్య జరుగగా 1954 లో 5 హత్యలు జరిగాయి. 1953 లో 5 దోపిడిలు 6 దొంగతనాలు జరిగితే 1954 లో 1 దోపిడీ 8 దొంగతనాలు జరిగాయి. (ఎ-ఎన్-ఎస్)

శ్రీ పబ్బాశంకరయ్య గారు

స్వస్తిశ్రీ మన్మథనామసంవత్సర చైత్రశుద్ధ 1లు శుక్రవారము (25-3-55 తేదీ) ఉదయము గం॥8-45 లక్కు సికింద్రాబాద్ మార్కెట్ వీధిలోని శ్రీరామాలయ దిపోవద్ద శ్రీలక్ష్మీ నరసమ్మగారి పొలమందు జరుగును. ఆనాటి సాయంకాలము గం॥ 5-30 లనుండి సికింద్రాబాద్ శ్రీ బూరుగు మహాదేవశెట్టిగారిహాలులో- అధ్యక్షులు: న్యాయవిశారదులు, ధర్మవాచస్పతి శ్రీమాన్ పి.వి.రాజమన్నారు గారి అధ్యక్షతన పంచాంగ శ్రవణము, రాధాంతపంచాంగ శ్రవణము, "ఉగాది సందేశము" ప్రసంగాలు జరుపబడగలవు.

క్రిమిహారులుగా పనిచేసే కీటకాలు

జగదల్పూర్, మార్చి 23

చీడపురుగుల్ని హతమార్చడం లో కొన్నిమి కీటకాలుకంటే కొన్నిపురుగులే సమర్థవంతంగా పనిచేస్తాయని ఒక అడవాని నిరూపించాడు.

వ్యవసాయశాఖ అసిస్టెంటు ఇక్కడికి 43 మైళ్ళ దూరంలోగల గేడం గ్రామములోని ఈ అడవానికి పరిపాలనకు పట్టిన చీడపురుగును హతమార్చడానికి క్రిమిహారులు ఉపయోగించవలసిందిగా సలహా ఇచ్చాడు, అడవాని ఈసలహాను నవ్వి తాను అలా చేయలేనన్నాడు.

అయితే అతడు 'మక్కడి' అనే పురుగుల్ని ఒక అడవి నుండి తెచ్చి తన పొలంలో విడిచాడు. 48 గంటలలో చీడపురుగులన్ని ఈ 'మక్కడి' పురుగులచే తినివేయబడ్డాయి. (జి.పి.ఐ)

కాంగ్రెస్అభ్యర్థుల విజయం

మెదక్ జిల్లా గ్రామపంచాయితీ ఎన్నికల్లో

హైద్రాబాద్, మార్చి 23

మాసాయిపేట, జహీరుగుబల్లి, దొంగల ధర్మవరం, రాదుపల్లిగ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

రామాయంపేటలో 9 సీట్లు, నర్సింగిలో 7 సీట్లు కాంగ్రెస్ గెల్చుకోగా కమ్యూనిస్టులకు డిపాజిట్లు పోయాయి. పెద్దశంకరంపేట్లో కాంగ్రెస్వారు నాలుగుసీట్లు లభించాయి.

ఈపంచాయితీ ఎన్నికల ఫలితాలు యీప్రాంతంలో కాంగ్రెస్పలుకుబడిని వ్యక్తంచేయగలవు.

ఇండియా-అరబ్ రాజ్యాలసహకారం

ప్రపంచ రాజకీయాలపై ప్రభావాన్ని వేస్తున్నదని శ్రీ సాదత్ అలీఖాన్

హైద్రాబాద్, మార్చి 23

ప్రస్తుత ప్రపంచ వ్యవహారాలలో ఇండియా అరబ్ రాజ్యాల సంబంధాలు ఎక్కువ ప్రాధాన్యాన్నివహిస్తున్నాయని భారత ప్రధాని సార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంనుండి చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు

భారతదేశంపట్ల మహమ్మదీయులకు ఇనుమడింపచేయుటకై ఇటీవల అరబ్ దేశాల పర్యటించివచ్చిన సాదత్ అలీఖాన్ ఈ విషయం పేర్కొన్నారు.

"సంయుక్త రాజ్యసమితిలో అరబ్ ఆసియా రాజ్యాలు కూటమి సమర్థవంతంగా వ్యవహరిస్తున్నవి, సమితి నిర్ణయాలపై ఇది తన ప్రభావాన్ని వేస్తున్నది. అరబ్ రాజ్యాలు భారతదేశంపట్ల స్నేహసహకార భావాన్ని కలిగి ఉన్నాయి ఇవి సంవత్సరం పొడవునా వ్యవహారాలలో కొట్టొచ్చినట్టు కనిపించి అరబ్ రాజ్యాలు మరియు భారత దేశ రాయబారులు సన్నిహితత్వాన్ని ఇనుమడించుకొంటున్నారు. వీటి స్నేహం శాశ్వతత్వాన్ని పొందుతున్నది. ఈ రాజ్యాలలో కలుగుతున్న రాజకీయ జాగృతి సంఘటితత్వం ఆసియా రాజకీయ పటానికి క్రొత్త ప్రాధాన్యాన్ని తెచ్చిపెట్టుతున్నది. ఆసియా ప్రపంచ వ్యవహారాలలో ప్రముఖపాత్రను నిర్వహించగలదని చాటుకున్నది. ఆసియా ఆఫ్రికాలలో పలనతత్వానికి ఇక తావు ఉండబోదు. (యు పి.ఐ)

లెఫ్టినెంట్ జనరల్ శ్రీ నగేశ్

పూనా, మార్చి 23

భారత సర్వసేనానిగా మే 15 న జనరల్ మహారాజ రాజేంద్రసింగ్జీ వద్దనుండి చార్జి తీసుకోనున్న లెఫ్టినెంట్ జనరల్ శ్రీ నగేశ్ యీరోజు యం ఇక్కడనుండి బొంబాయి మీదుగా ఢిల్లీవెళ్ళారు

పూనా రైల్వేస్టేషన్లో అతనికు ఘనమైన వీడ్కోలు ఇవ్వబడింది.

గ్రేడు 2 డ్రాయింగ్ పరీక్ష

1954 డిసెంబరులో జరిగిన పరీక్ష ఫలితాలు

మొత్తంపరీక్ష(4గ్రూపులు) లో ఉత్తీర్ణులు

రోల్ నం:- 1133, 4, 7,47, 52, 63, 4, 5, 6, 7, 8, 76,7; 8,9, 60, 1, 2, 4, 7, 94, 5, 1201, 2, 4, 5, 6, 21, 2, 3, 5, 6, 9, 31, 2, 3,4, 6, 7, 9, 40, 4, 5, 7, 8, 9, 50, 3, 4. 8, 9, 60, 2, 3, 6, 8, 71, 2, 4, 5, 6, 8, 9, 81, 2, 3, 5, 7, 8, 9, 91, 6, 7, 9, 1300, 1, 7, 8, 37, 8, 50, 1, 2, 3, 5, 6, 8, 9, 61, 2, 3, 6, 70, 2, 4, 5, 83, 6, 7, 8, 9, 92, 9, 1400, 1, 5, 7, 18, 9, 20, 2, 3, 4, 5, 6, 8, 41, 2, 3, 5 6, 7, 8, 9, 58, 9, 60, 1, 2, 3, 4 5 8 9 71 2 3 4 5 6 82 6 9 90 1 4 6 1501 2 7 8 22 3 4 7.

గ్రూపు పద్ధతిలో మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు

1155 7 8 9 60 2 73 90 1215 8 1315 8 23 8 30 45 6 7 77 80 1 1408 13 4 7 35 51 2 3 4 5 6 1511 5 21 9 30 1 2.

ఉభయ కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బాకీలు

అసెంబ్లీలో వివరణ

హయిద్రాబాద్, మార్చి 23

హయిద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లెక్కలప్రకారం రు 1184623-13 అణాలు 7పా లు, సికింద్రాబాదు కార్పొరేషన్ లెక్కలప్రకారం రు 258620లు ఆస్తిపన్ను బాకీ కనిపిస్తున్నాయని నేడు అసెంబ్లీలో స్థానిక స్వపరిపాలనాశాఖమంత్రి తెలిపారు.

వరంగల్ పోస్టు, రాన్సాయిపేట, దేశాయిపేట, కరీంనగర్ దులకు నీటి సప్లయి నిమిత్తం రు. 1543000 విలువగలవి తయారైనాయి గాని డబ్బులేక అరులు కాలేదని డబ్బు దొరికినవెంటనే స్కీము అమలుపరచబడగలదనికూడా ఆయన అన్నారు

(ఎ- ఎన్- ఎస్)

వచ్చేయేడు 96కోట్ల విదేశీ సహాయం

లోకసభలో శ్రీ ఎ. సి. గుహా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23

ఈ వేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో రిజర్వ్యూ రక్షణ వద్దుమంత్రి శ్రీ ఎ. సి. గుహా 1955-56లో అవసరాలకుగాను బయటినుండి 96 కోట్ల సహాయం లభించగలదని తెలిపారు.

సర్దార్ హుకుంసింగ్ ప్రశ్నకు జవాబిస్తూ ఆయన 1951-52 నుండి 1954-55 వరకు దాదాపు 155 కోట్లు బయటినుండి సహాయంగా లభించినట్లు అన్నారు. అమెరికా గోధుమ ఋణం, అంతర్జాతీయ బ్యాంకు అప్పులు యీ లెక్కలోలేవు.

రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో సహాయం లభించగలదన్న విశ్వాసాన్ని వచ్చే ఆయిదేళ్ళలో ఎంత విదేశీసహాయం లభిస్తుందో చెప్పలేకపోయినప్పటికీ ఇంత లభిస్తుందని సహాయమే కొనసాగవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రమంత్రివర్గం

విజయవాడలో శ్రీ గోపాలరెడ్డిచర్చలు

విజయవాడ, మార్చి 23

నూతన ఆంధ్ర మంత్రివర్గ నిర్మాణమునకై సంప్రదింపుల కొనసాగించుటకు యు.పి.పి. నాయకుడు గోపాలరెడ్డి నేడు ఇక్కడికివచ్చారు. కృషికర్ లోక్ పార్టీ ప్రజాపార్టీల నాయకులతో సంప్రదింపులు జరుపడంలోనిమగ్నమైనారు వీరు.

ఒక గంటసేపు శ్రీ కళా వెంకటరావుతో సంప్రదించారు. తర్వాత తీయగులు లచ్చన్న ఎన్. వి. రామారావు (కృషికర్ పార్టీ నాయకులు) రామకృష్ణారెడ్డి (ప్రజాపార్టీ) మరికొందరుముఖ్యులతో మాట్లాడారు.

శ్రీరామకృష్ణారెడ్డి తమ సమావేశం తర్వాత పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ ఆంధ్ర మంత్రివర్గంలో ఉండబోయే తొమ్మిదిస్థానాలు కాంగ్రెస్ కృషికార్ ప్రజాపార్టీలకుభర్య ఇవి ఈ ఎన్నికలలో సంపాదించిన స్థానాలదట్టి సమానంగా పంచబడగలవని అన్నారు. మంత్రివర్గంలో రెండుస్థానాలుఇచ్చిన తమ పార్టీ సంతృప్తిపొందగలదని దీనిగూర్చి గోపాలరెడ్డితో ఇంకా సంప్రదింపులు జరుపుతున్నవని వీరుసూచించారు.

విజయవాడ సంప్రదింపులలో తమ మంత్రివర్గంలోని కొదుమూరి-పేర్ల శ్రీ గోపాలరెడ్డి ఖాయపరచుకొనగలదని తలచబడుతున్నది.

మాజీముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీకి తాము కాంగ్రెస్ అధ్యక్షుని పిలుపై వెళ్ళలేదని తెలిపారు.

(యు.పి.ఐ)

శ్రీవాసుదేవనాయక్

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరుతో భేటి

హయిద్రాబాదు, మార్చి 23

హయిద్రాబాద్ చేంబర్ ఆఫ్ కామర్స్అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు శ్రీ వాసుదేవనాయక్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఎం, ఎన్ చక్రవర్తితో కలసి నూతన ఇతరవస్తువుల రవాణాకై టాంక్ వాగన్లు, వాగన్లు వ్యాపారస్తులకు సమయానికి తగినన్ని లభ్యంకావడంలేదని తెలిపారు. ఇంకా వీరు పూర్వపు ఎఆర్ ఎస్. రైల్వే, జి ఐ పి. రైల్వేలు ఒకే సెంట్రల్రైల్వేగా నిర్వహించబడుతున్నా వీటి అనుబంధ సైడింగ్స్లో తీసుకొనే సైడింగ్ ఛార్జీలలో భేదంఉన్నదని శ్రీ చక్రవర్తి దృష్టికి తెచ్చారు.

క్రొత్తరైల్వేలైన్లు వేయవలసిన విషయాన్నికూడా వీరు తెచ్చారు.

జనరల్ మేనేజర్ శ్రీనాయక్ చెప్పిన విషయాలు శ్రద్ధగా వినితగు చర్య తీసుకొనగలమన్నారు- యు-పి-ఐ-

అమెరికా అణు ఆయుధాలు

ఛార్లెస్ విల్సన్ వివరణ

వాషింగ్టన్, మార్చి 22

అమెరికా తన రక్షణ చర్యలకు పూర్తిగా అటం ఆయుధాలమీదనే ఆధారపడదలచినట్లు అమెరికా రక్షణ కార్యదర్శి చార్లెస్ విల్సన్ అన్నాడు.

సోవియట్ యూనియన్పై అమెరికా న్యూక్లియర్ ఆయుధాలవిషయములో ఆధిక్యతను పెంచుకోడానికే చూస్తున్నదనికూడా చార్లెస్ విల్సన్ అన్నాడు.

పాముతో పోరాడి మరణించిన కుక్క

త్రిచూర్, మార్చి 23

ఇక్కడకు సమీపంలోగల పాలపాడు గ్రామంలో నిన్న రాత్రి ఒక విశ్వాసపాత్రమైన కుక్క తనయజమాని ఇంటిలో పెద్దనాగుపాము ప్రవేశిస్తుండగా చూసి కాంటాలో దాని పైకిఉరికినది కాని నాగుపాము తప్పించుకొన్నది.

తిరిగి పడగఎత్తి ఆ పాము కుక్కను మరలమరల కరచినది.

ఈ పరుగంతలన వచ్చే శబ్దంవిని యింటిలోనివారు పోరుసువారు తోటలోనికి వచ్చారు. నాగుపాముకొట్టి చంపారు. అయినా ఆ విశ్వాసపాత్రమైనకుక్క ఎక్కువసేపు జీవించలేదు. తోకము ఆకినూ తన యజమాని పాదముల దగ్గరపడి చనిపోయింది.

రష్యన్ వాలీబాల్ జట్టు

27న మెహదీజంగ్ స్టేడియంలో ముఖ్యమంత్రి జట్టుతో ఆట

హయిద్రాబాద్, మార్చి 23

బెంగళూరునుండి 26వ తేదీ ఉదయం నగరానికి రానున్న రష్యన్వాలీబాల్ జట్టుకు సికింద్రాబాద్ స్టేషన్లో ఘనస్వాగతం యివ్వడానికి హయిద్రాబాద్ రాష్ట్ర కేంద్ర వాలీబాల్ అసోసియేషన్ ఏర్పాట్లు చేస్తున్నది.

ఉభయ నగరాల మేయర్లతో కూడిన ఒక ఆహ్వానసంఘం ఏర్పాటైంది.

27వ తేదీ సాయంకాలం 4-30 లకు మెహదీజంగ్ స్టేడియంలో రష్యన్ వాలీబాల్జట్టుకు చీఫ్ మినిస్టర్జట్టుకు మధ్య మ్యాచ్ జరుగుతుంది. దీనికిముఖ్యమంత్రి కాటికృష్ణరావుగారు అధ్యక్షత వహిస్తారు. దీనికిగాను టికెట్లు 21వ తేదీనుండి స్విమ్మింగ్ అసోసియేషన్, ఇండియన్ ఏర్లైన్స్ కార్పొరేషన్, మెడికల్ కాలేజి, కాచిగూడా హైస్కూలు, హయిదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలోదొరుకగలవు.

ఈ మ్యాచ్ వ్యాఖ్యానం హయిద్రాబాద్ రేడియోనుండి ప్రసారం చేయబడుతుంది. (ఎ-ఎన్-ఎస్)

చర్చిల్ రాజీనామా వదంతులు

లండన్, మార్చి 23

ఇటీవల చర్చిల్ రాజీనామా ఇస్తాడని పుట్టిన వదంతులు నిన్న నాయన ఎలిజబెత్ రాణితో సాధారణంగా తీసుకొనే 20 నిముషాల ఇంటర్వ్యూకు బదులు 80 నిముషాల ఇంటర్వ్యూ తీసుకోడంతో ఇంకొంచెం పెరుగాయి. బకింగ్హాంభవనంలో రాణితో సమాలోచనలు పూర్తయి రాణి వెళ్ళిపోయిన తర్వాతకూడా 25 నిముషాలుండి చర్చిల్ మంత్రివర్గ సమావేశం జరుపడంతో యీ రాజీనామా వదంతులకు మరింత ప్రాధాన్యం లభించింది.

ఉగాది అమ్మకము.

For Quality Fabrics Shop at 'SARESS' A SPECIALITY
VIJAY SALES Emporium

షాద్‌నగర్ విస్తరణ బ్లాక్

ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారి సందర్శనం

షాద్‌నగర్, మార్చి 22

ముఖ్యమంత్రి శ్రీ వి. రామకృష్ణారావుగారు ఆదివారంనాడు మోటారు కారులో షాద్‌నగర్ జాతీయవిస్తరణ సర్వీసు బ్లాకు ఆవరణలోగల గ్రామాలలో విస్తృతపర్యటనజరిపారు. ఆయన 50 మైళ్ళకొక్కువగా ప్రయాణంచేసి 12 గ్రామాలకు ఎక్కువగా సందర్శించారు. అందు కాలనగర్, పాపిరెడ్డి గూడ అనే రెండుగ్రామాలలో ఆయన నూతన పాఠశాలభవనాలకు ప్రారంభోత్సవం చేశారు. కాలనగర్ వద్దభవనము స్థానికఅభివృద్ధి కృషివలనజరిగింది. ముఖ్యమంత్రికంటు కమ్యూనిటీప్రాజెక్టుల డైరెక్టర్ మేజర్ ఎన్.కె నురుస్వామి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీనివాసన్‌లు ఉన్నారు:

షాద్‌నగర్ జాతీయవిస్తరణ బ్లాకు అక్టోబరు 2 వ తేదీన ప్రారంభించబడినది. ఈ ఆరు మాసాలలోను సాంఘిక విద్య, ఆరోగ్యాభివృద్ధి పశువుల సంక్షేమ విషయంలోకృషి జరపడమేగాక అధికారులు, ప్రజలు ఈప్రాంతములో రవాణాలకు ప్రారంభించడంపైదృష్టిని కేంద్రీకరించారు. విశ్రాణకృషిపైకిగిన ఈ కేంద్రీకరణ ఫలితంగా లోపలి గ్రామాల్ని హయిదరాబాద్, రాయచూర్ ప్రధానరోడ్డుతో కలిపే 20 మైళ్ళరోడ్డు నిర్మించబడింది. షాద్‌నగర్ నుండి కేశంపేటకు నిర్మించబడిన రోడ్డు ఈ నిర్మాణ కార్యక్రమములో ముఖ్యాంశం. ఈరోడ్డుపని గతసంవత్సరము నవంబరు 14వ తేదీన పాపిరెడ్డి గూడ-కమ్మదనంల మధ్య ప్రారంభమైనది. తూపని ఇప్పలపల్లి. కేములనర్వ, కేశంపేటలకు విస్తరింపబడినది. ఈ ఉత్సాహం యింకనూ వ్యాపించినది. సోలిపురం, చిత్తనపల్లి వాసులు దీనిలో చేరి ఉపయుక్తమైన గ్రామ రోడ్డును విస్తరింపజేశారు. ఈరోడ్డు ఇంకనూ సరిచేయబడవలసి ఉంది.

ఈ పాంతాలలోని నిర్మాణ కృషిలోని మరో ముఖ్యాంశము పాఠశాల భవనాలకు సంబంధించినది. 15గ్రామాలు ఈ విషయంలో ఒకదానికొకటి పోటీ పడినవి. కాని పాపిరెడ్డిగూడ ప్రజలు రెండుమాసాలలో తమ భవనాన్ని పూర్తిచేసుకొన్నారు. దీనికి ఆదివారంనాడు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇప్పలపల్లి, మరి రాపురం, ఉడిత్యాలలలోని భవనాలు పైకప్పు వరకు వచ్చినవి. మిగిలినవి వివిధదశల నిర్మాణంలో ఉన్నవి.

ముఖ్యమంత్రి బ్లాక్ ప్రాంతంలోని ఉత్సాహవంతులయిన గ్రామస్థుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలో నంకల్పించబడిన జాతీయ ప్రజాళిక, అభివృద్ధులనువివరించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఈజిల్లాలో తగినంతభూమిని ఇప్పటికే సేద్యంక్రిందికి తీసుకొనివచ్చినదని ఆయనన్నారు. రోడ్డునిర్మాణం రాష్ట్రంలోని మార్కెట్లకు కూడ విస్తరించును. ఫిప్రిల్ మొదటితేదీన సమీప తాలూకాకల్యతర్తికి ఒకజాతీయవిస్తరణ బ్లాకువస్తుంది. ఈవిధంగా హయిద్రాబాదునుండి నల్లగొండవరకు బ్లాకులు గొలుసుగా అభివృద్ధివనిలో నిలుస్తుపుర్తవి. ప్రారంభించబడే పాఠశాలలు పిల్లలకు విద్యాసౌకర్యాలను కలిగించును. ఈనడుపాయాలు ప్రారంభయత్నం మాత్రమే. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఇంకా ఎక్కువపాఠశాలలు నిర్మిస్తారు. యీ కార్యక్రమ మంతటిలోను గ్రామస్థులకువచ్చేప్రయోజనం వీటిని అమలుజరపడంలో వారెంతగా సహకరించారో దానిపై ఆధారపడి ఉండును.

ముఖ్యమంత్రి కార్యక్రమం బూర్గుల గ్రామంలో రాత్రిచాలకాలం అనంతరం ముగిసింది. అక్కడాయన సాంఘిక సేవా గృహనిర్మాణ పథకంక్రింద హరిజనులకొరకు ఖ్యాతి గాంటులిచ్చారు ఆయన హరిజన పిల్లలకు బట్టలకూడా పంపకం చేశారు.

సాంఘిక సేవా శాఖల డైరెక్టర్ శ్రీ అబ్దుల్ గఫూర్ కూడ హాజరయినారు.

స్థాపితము 1920 సంవత్సరం
కృష్ణ-బొల్లి
సమస్త చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స.
కేట్లాను, సలహా ఉచితము,
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
హెడ్ ఆఫీసు గోపాలపురం,
తూ. గో. జిల్లా.
(వయా) తణుకు
బ్రాంచి 3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
జయ సం॥ ఫాల్గుణ బ॥ 30
గురువారము

పి.సి.సి. కార్యక్రమం

హైద్రాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు

గారు ఢిల్లీలో జరిగిన సర్వప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుల సమావేశములో పాల్గొని, ఢిల్లీలో అగ్రనాయకులందరితో సంప్రతింపులు జరిపి మరికొంత అధికబలంతో కార్యక్రమ నిర్వహణకు బూనుకుంటున్నట్లు కానవస్తున్నది. ప్రదేశ కాంగ్రెసులో దినదినం తమ పలుకుబడిక్షీణిస్తుండ ప్రజలతో సంబంధం పూర్తిగావదులుకొని పదవులకై ప్రాకులాడేవారికుట్రలిక సాగే అవకాశం లేదని చెప్పవచ్చును. కేంద్రం నుండి యెవ్వరో వచ్చి తమ కూలి పోతున్న పలుకుబడిని కాపాడెదరని యెవరైనా భావిస్తే అది వారి రాజకీయ పతనాన్ని మరీ సమీపానికి లాగగలదు. ప్రజాస్వామ్య యుగంలో ప్రజాస్వామ్య పద్ధతులవల్ల గౌరవము లేనివారికి కాంగ్రెస్ పార్టీలో మాత్రము స్థానముండబోదు. ప్రతిపక్షాల ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలనెంతమాత్రము సహించని ప్రజలు అంతరంగికంగా కాంగ్రెసుపార్టీలో కూడ నిట్టి చర్యలనుసహించదని అందరూ గ్రహించవలెను. అధికార గర్వముచే అంధులైనవారి ఆటలు చిరకాలము సాగబోవు.

హయిద్రాబాదులో అల్ప సంఖ్యాకవర్గాలు అందులో ముఖ్యంగా ముస్లింలు కాంగ్రెస్‌నుండి కొంత దూరము ఉంటూవచ్చినారు. శ్రీ నర్సింగరావుగారు అధ్యక్షులుగా నెన్నికైననాటినుండివారిదృష్టి సంస్థవైపు మరల్పుటకు ప్రయత్నిస్తున్నారు. అట్టి ప్రయత్నం కొంతవరకు ఫలిస్తున్నదని చెప్పక తప్పదు. కాని ప్రభుత్వాధికారంలోనున్న కొందరు మహాశయులు వీరి పట్ల అవలంబించు విధానం వారిలోనున్న అనుమానాలు తొలగకుండా బిగబట్టుచున్నది. ఈ మహాశయులే సంస్థలో వర్గవైషమ్యాలు ప్రబలుచున్నవని చెప్పి మొసలికన్నీరు కారుస్తున్నారు. అల్పసంఖ్యాకుల హక్కులను కాపాడి వారికేవిధమైన అన్యాయాలు జరుగకుండా చూడవలసిన బాధ్యత కాంగ్రెసు పార్టీపై నున్నది. దుండగులను శిక్షించవలసిందే. కాని ఆ నెపముతో ప్రతివ్యక్తిని అనుమాన దృష్టితోచూచుట పొరపాటు. ఈ విషయంలో పండితనెహ్రూ మార్గదర్శకత్వాన్ని పాటించని కాంగ్రెస్‌వాదులు సంస్థలో నుండదగినవారు కాజాలరు. శ్రీ నర్సింగరావుగారి కృషి కొంతవరకు ఫలించినా విశేషమైన మార్పు వచ్చే అవకాశమున్నది.

కాంగ్రెస్ సంస్థ దేశమంతటా వ్యాపిఛియున్న కారణాన ప్రత్యేకంగా రైతులలో పనిచేయు అవసరమేమి? యను ప్రశ్న బయల్దేరవచ్చును. రైతులే కాంగ్రెసుకు అండగానున్న కాంగ్రెస్ నాయకత్వం నగరవాసుల చేతుల్లో బడుటవలన రైతులకు సంపూర్ణ న్యాయం జరుగుటలేదు. అందుచే రైతుల సమస్యలను ప్రత్యేకంగా ఆలోచించవలసి వస్తూయున్నది.

ప్రదేశ కాంగ్రెసు త్వరలోనే అన్ని రంగాలలో ద్విగుణీకృత ఉత్సాహముతో కార్యసాధనకు బూనుకోగలదనే అధ్యక్షుల ప్రకటన కార్యకర్తలకుఉత్సాహాన్ని కలిగించగలదు. అమితోత్సాహముతో పనిచేయువారినిచూచి ఓర్వక అటంకాలు కల్పించుటే వృత్తిగా పెట్టుకున్న నాయకులకు హైద్రాబాదులో కొదువలేదు. వీటి నెంతమాత్రం పాటించక శ్రీ జె.వి. నరసింగరావుగారు ధైర్యంతో కేంద్ర కాంగ్రెస్ ఆదేశానుసారము కార్యనిర్వహణకు బూనుకోగలరని విశ్వసిస్తున్నాము.

ఆంధ్రమంత్రివర్గనిర్మాణం

వివిధపార్టీలకు, ప్రాంతాలకుప్రాతినిధ్యంపై యిబ్బందులు

కర్నూలు, మార్చి 23

ఆంధ్ర మంత్రివర్గంలోని సభ్యుల్ని ఎంచుకొనడంలోగల యిబ్బందు లయింకనూ పరిష్కారం కాలేదని "ప్రెస్ ఆఫ్ ఇండియా" విలేఖరి వ్రాస్తున్నాడు. మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారితో చర్చలు పూర్తిచేసుకొనకయే పార్టీ నాయకులుగా ఎన్నికైన శ్రీ లెఖవాడ గోపాలరెడ్డిగారు నిన్న విజయవాడ వెళ్ళారు.

విజయవాడలో ఆయన మాజీకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు, ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారితో సంప్రతింపులు జరుపుతారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మంత్రివర్గ సభ్యుల్ని ఎన్నుకోవడంలో గల యిబ్బందుల్ని వెల్లడించక కాంగ్రెసు హైకమాండ్‌తో చర్చించనవసరం పడకపోవచ్చునని మాత్రం అన్నారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడంలో ప్రాంతీయప్రాతినిధ్యం, పార్టీల వర్గాల ప్రాతినిధ్యంవిషయమైచిక్కులు ఉత్పన్నమయినట్లు తెలుస్తున్నది.

మాజీ కృషికార్ లోక్ పార్టీ సభ్యుల్ని ప్రత్యేక వర్గంగా భావించరాదని ఆచార్యరంగా ప్రకటించినా వారు మంత్రివర్గంలో రెండు స్థానాలకుకోరుకున్నారని స్పష్టపడుతున్నది. ఆరెండు స్థానాలలో ఒకటి శ్రీ గౌతు లచ్చన్నగారికి భాయం కాగా మిగిలిన స్థానానికి శ్రీ కందుల ఓబుల రెడ్డి (కర్నూలు జిల్లా), నీరుకొండ రామారావు (తూర్పు గోదావరి జిల్లా)లలో ఎవరిని ఎన్నుకోవాలా అనేది సమస్య అయింది. ఇద్దరినీ మంత్రివర్గంలోనికి తీసుకొనాలనే ప్రతిపాదనకూడ వచ్చింది. అవిధంగా లోక్ పార్టీకి మూడు స్థానాలిస్తే ప్రజాపార్టీకిరెండు స్థానాలివ్వాలని ఆ పార్టీ కార్యదర్శి శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి శ్రీ గోపాల రెడ్డిగారిని కలసి అభ్యర్థించారు.

కులాలప్రాతిపదికపైకూడ మంత్రివర్గంలో స్థానం యివ్వాలని కోరబడుతున్నది. తెలగకులానికి చెందినవారను శ్రీ మల్లి పూడి పట్టాభిరాజు (తూ. గోదావరి)కి గాని కె. వి. రమణయ్య నాయుడు (కృష్ణా) కు గాని స్థానం యివ్వాలని కోరబడుతున్నది.

తిత్తూరు జిల్లాకు చెందిన శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డిగారికిగాని శ్రీ జి. ఎల్ నరసింహారెడ్డిగారికిగాని ఒకస్థానం యివ్వాలని, అనంతపురం జిల్లా తరఫున శ్రీ కె. వి. రమారెడ్డి గారికి ఒక స్థానం యివ్వాలనే ప్రతిపాదన ఒకటుంది.

మంత్రిపదవుల్ని ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కోరుకున్న వారిసంఖ్య చాలా తక్కువగా వుంది. కాని మంత్రిమండలి సంఖ్యను 9 కు ఎక్కువ చేసే అవకాశం కనపించడం లేదు. కాబట్టి ఇప్పుడుగోపాలరెడ్డిగారిని ఎదుర్కొన్న ముఖ్య సమస్య.

ఈ 9 మందిలోను కిందటి విషయంలో తప్పక మంత్రివర్గంలో ఉంటారని భావించబడుతున్న కళా వెంకటరావు, నీలం సంజీవరెడ్డి, కళా వెంకటరావు, దామోదరం, సంజీవయ్య, కల్లూరి చంద్రమౌళి, గౌతు లచ్చన్న, డా॥ ఏ. వి. నాగేశ్వరరావు (ప్రజాపార్టీ) మిగిలియున్న రెండు స్థానాల విషయంలో ఈ వివాదం అంతా తలెత్తుతున్నది.

కాంగ్రెసుపార్టీ ప్రతినిధి ఒకరు "ప్రెస్ ఆఫ్ ఇండియా" విలేఖరితో మాట్లాడుచు మంత్రివర్గ సంఖ్యను 12కు పెంచితే వివాదాలన్నీ అంతరించగలవని చెప్పారు. కాని కాంగ్రెసు హైకమాండ్ అట్టి సూచనకు పూర్తిగా వ్యతిరేకంగా వుంది.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు గోపాలరెడ్డిగారితో జరిపిన సంప్రదింపులలో రాయలసీమ నుండి మంత్రివర్గంలో మరిముగ్గురిని అయినా తీసుకోవాలని, అందుఒక్కరూ కృషికార్ లోక్ పార్టీ ప్రజాపార్టీలకు చెందినవారు కారాదని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ చిక్కులన్నిటిని విజయవాడ సంప్రతింపులలో శ్రీ గోపాలరెడ్డిగారు పరిష్కరించలేక పోయినచో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ సలహాను పొందుతారని తెలుస్తున్నది.

దొండపల్లిలో అగ్నిప్రమాదం

దాదాపు 200 ఇళ్ళు పరశురామప్రీతి

హయిద్రాబాదు, మార్చి 23

ఆదిలాబాదుజిల్లా లక్సెట్టిపేట తాలూకా దొండపల్లిగ్రామంలో గత గురువారంమధ్యాహ్నంజరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు 200 ఇళ్ళు తగులబడిపోయాయి. ఆహారధాన్యాలు కూడా చాలా యీ ప్రమాదములో బుసిఅయ్యాయి. ఈ పరశురామప్రీతిలో కొన్ని పశువులుకూడా నష్టమయినట్లు తెలుస్తున్నది.

ఒక రైతుఇంట యీ అగ్నిప్రమాదం సంభవించి పేనవిగాడ్పుల్లో చుట్టుప్రక్కఇళ్ళకు వ్యాపించింది. గ్రామస్తులంతాచేరి హడావుడిగా అగ్నినిఆర్పే లోగానే కావలసినన్టంఅయింది.

ఈ అగ్నిప్రమాదంతో నిర్వాసులైనవారికి సహాయంచేయవలసిందిగా స్థానిక ప్రజాసోషలిస్టుపార్టీ విజ్ఞప్తి కావించింది.

(యు. పి. ఐ)

సమష్టి శ్రేయస్సుకు సహకారమే సాధనం

చేనేత కార్మికుల సంరక్షణకు ప్రభుత్వం సాగిస్తున్న కృషి

దేశవిస్తృతంగా వ్యాపించి, లక్షలాది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్న కుటీర పరిశ్రమలలో చేనేతపరిశ్రమ ప్రధాన గణ్యమయినది. పెక్కుమందికి భుక్తిదాయకమయిన వృత్తి అన్న కారణముచేతనే కాదు సరుకు నాణ్యత దృష్ట్యా కూడా చేనేతపరిశ్రమ అటు ప్రభుత్వం యొక్క, ఇటు ప్రజలయొక్క ఆదరాభిమానాలను విశేషంగా చూరగొన్నది.

కాని మిల్లుపరిశ్రమతో చేనేత పరిశ్రమకుండే లక్షణ పరిశ్రమ, ఆర్థికంగా పోటీకి నిలవగలగాలంటే, చౌకధరలకు మెరుగైనరకపు నవ్వయి, వస్త్ర విక్రయాదిసౌకర్యాలూ, విరివిగా ఏర్పాటు కావాలి. ఇవి ఇలా ఏర్పాటు కావడానికి సహకారవిధానం ఒక్కటే పాధనం. రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఈవిధానం యొక్క ఆవశ్యకతనుగుర్తించి, దేశములోని చేనేతకార్మికులను వీలయినంత మందిని సహకార సంస్థలలో సభ్యులుగా చేర్పించడానికి కృషిచేస్తున్నాయి ఈనాడు ఇలా మొత్తంరిలక్షల సంఖ్యపైగా చేనేత కార్మికులకు సహకార సంస్థలద్వారా సహాయం అందజేయబడుతున్నది. దీన్నిబట్టి సహకారోద్యమం దేశములోని అన్ని ఇతరపరిశ్రమలలో కంటే చేనేతపరిశ్రమలోనే యెక్కువ బలీయంగా వ్యాపించిందని స్పష్టపడుతున్నది. అయితే ఇట్లా అని, సహకార సంస్థలను విస్తృతపరచడానికి అవకాశములేదనగానీ, చేనేత కార్మికుడిగిన సహకారోద్యమం ద్వారా పొందదలు సహాయం అంతా పూర్తిగా పొందుతున్నారని గానీ అనడానికి వీలు లేదు. సహకారవ్యవస్థ దేశములో అన్ని ప్రాంతాలలోనూ ఒకేరకముగా అభివృద్ధి చెందలేదు. ఆంధ్ర హయిద్రాబాదు, తుద్రాసువంటి రాష్ట్రాలలో, ముడినరుకు నవ్వయి, వస్త్ర విక్రయాది సౌకర్యాలూ, విరివిగా ఏర్పాటు కావాలి. ఇవి ఇలా ఏర్పాటు కావడానికి సహకారవిధానం ఒక్కటే పాధనం. రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఈవిధానం యొక్క ఆవశ్యకతనుగుర్తించి, దేశములోని చేనేతకార్మికులను వీలయినంత మందిని సహకార సంస్థలలో సభ్యులుగా చేర్పించడానికి కృషిచేస్తున్నాయి ఈనాడు ఇలా మొత్తంరిలక్షల సంఖ్యపైగా చేనేత కార్మికులను సహకార సంస్థలద్వారా సహాయం అందజేయబడుతున్నది. దీన్నిబట్టి సహకారోద్యమం దేశములోని అన్ని ఇతరపరిశ్రమలలో కంటే చేనేతపరిశ్రమలోనే యెక్కువ బలీయంగా వ్యాపించిందని స్పష్టపడుతున్నది. అయితే ఇట్లా అని, సహకార సంస్థలను విస్తృతపరచడానికి అవకాశములేదనగానీ, చేనేత కార్మికుడిగిన సహకారోద్యమం ద్వారా పొందదలు సహాయం అంతా పూర్తిగా పొందుతున్నారని గానీ అనడానికి వీలు లేదు. సహకారవ్యవస్థ దేశములో అన్ని ప్రాంతాలలోనూ ఒకేరకముగా అభివృద్ధి చెందలేదు. ఆంధ్ర హయిద్రాబాదు, తుద్రాసువంటి రాష్ట్రాలలో, ముడినరుకు కొనుగోలు పంపకాలమీదలూ వస్త్రాలవిక్రయం వరకు, అనేక పనులు సహకార సంస్థల ద్వారానే నిర్వహింపబడుతున్నాయి. కొన్ని యితరరాష్ట్రాలలో సహకార విధానం నూలుకొనుగోలు పంపకాలవరకే పరిమితం అయింది. మరికొన్ని రాష్ట్రాలలో సహకారసంస్థలు ఇట్టి కార్యకలాపాలు చేబిలోనూ ప్రమేయం పెట్టుకోకుండా, కార్మికులకు ఋణ సౌకర్యాలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నాయి. ఇంకా కొన్ని ఇతరరాష్ట్రాలలో ఈ సహకార సంస్థలో చేనేత కార్మికులతోపాటు అన్య పరిశ్రమల లోని కార్మికులకు కూడా సభ్యత్వం ఇవ్వబడుతున్నది. అంటే ఈఅన్ని రకాల కార్మికులకూ సమానంగా అవసరమైన ఏకోద్దేశ్య సౌకర్యాలు మాత్రమే ఈ సహకార సంస్థల ద్వారా ఏర్పాటు చేయడానికి ఆ రాష్ట్రాలలో సాధ్యం అవుతున్నది.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో సహకార వ్యవస్థ

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో, ప్రాథమిక సహకార సంఘాలు ప్రాతిపదికగా సహకార వ్యవస్థ నిర్మించబడినది. ఈ ప్రాథమిక సహకార సంఘాలలో చేనేత కార్మికులకు మాత్రమే సభ్యత్వము యివ్వబడుతున్నది. ఈ ప్రాథమిక సంఘాలు నిర్వర్తిస్తున్న విధి బాధ్యతలు ఇవి:-

ఒకటి. ముడినరుకూ, పరికరాలూ చౌకధరలకు కొని వాటిని సభ్యులకు చిల్లరగా సరఫరాచేయడం. రెండు, కార్మికులకూ ఇతరులకూ వాటాలు జారీచేయడం ద్వారానూ, ఋణాలద్వారానూ ధనం సేకరించడం

మూడు, మార్కెట్ ధరల ప్రకారం కూలీయిచ్చి బట్టనేయించి, కార్మికులకు వీలయినంత లాభసాటిగా బట్ట అమ్మడం. నాలుగు, ఇతర సహకార సంస్థలద్వారా సహాయం అందజేయబడుతున్నది. దీన్నిబట్టి ఈ ప్రాథమిక సహకార సంఘాలు, ఉత్పత్తి మొదలు విక్రయం వరకూ అన్నిరకాల కార్యకలాపాలనూ సహకారపద్ధతిలో సమగ్రముగా నిర్వహించే ఉటుపంటి సంస్థలనీ, ఇందులో వచ్చేలాభం యావత్తూ కాయకష్టంచేసే కార్మికులకే పంపిణీ అవుతుందనీ, విశదం. పోతే, హయిద్రాబాదులోకూడా సహకార వ్యవస్థ ఇదే నమూనాలో త్వరితగతిని అభివృద్ధి చేయబడుతున్నది

కేంద్ర సహకార సంస్థలు

వస్త్రవిక్రయ సౌకర్యాలు విస్తృతముగా ఏర్పాటుచేసి. బట్టలకు విరివిగా అమ్మకంలేకపోతే గాని, ప్రాథమిక సహకార సంఘాలు తమసభ్యులకు సంవత్సరం పొడుగునా పనికల్పించలేవు అదీకాక, అద్దకపు రంగులూ నూలూ వగైరా ముడినరుకులు పెద్ద మొత్తాలలో కొంటే వీగానిచౌకధరలకు లభ్యం కావు. కొత్తడిజైన్లు, కొత్తరకం పరికరాలనుగూర్చి ప్రయోగాలు జరపడానికి ప్రాథమిక సంఘాలకు తగినంత స్తోమతలేదనే విషయం వేరే చెప్పనక్కరలేదు. ఇలాంటిచిక్కులను తొలగించటం కోసం, ప్రాథమిక సంఘాలన్నీ ఒక కేంద్రచేనేత కార్మికుల సహకార సంస్థకు అనుబంధించబడ్డాయి ముడిసరుకును, అంత్ర, హయిద్రాబాదు, రాష్ట్రాలలో ఈ కేంద్ర సహకార సంస్థలు నిర్వర్తిస్తున్న కార్యకలాపాలిలా ఒకటి, అనుబంధ సంఘాలకు మూలు, పరికరాలూ వగైరా ముడినరుకు చౌకధరలకు లభ్యపడే ఏర్పాట్లు చెయ్యడం రెండు. ప్రాథమిక సంఘాలపని పర్యవేక్షిస్తూ, నిర్లోపమైన ప్రమాణాలకూ నాణ్యతకుతగ్గకుండా బట్టలుతయారు అయేట్టు చూడటం. మూడు. ఇలా తయారైనవస్త్రాలవిక్రయానికిఏర్పాట్లు చేయడం, నాలుగు. ప్రాథమిక సంఘాలకుఆర్థికంగానూ యితరవిధాలుగానూ సహాయం చెయ్యడం, అయిదు ప్రత్యక్ష ప్రయోగాలద్వారా చేనేత పనివారికి ఆధునిక విధానాలలో శిక్షణ యివ్వడానికి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయడం. ఆరు ప్రాథమిక సంఘాల కార్యకలాపాలకుసమన్వయపరచి ఏకతాటిమీద నడ్రకుంగా అవి కొనసాగేటట్టు చూడటం. ఏడు ప్రాథమిక సంఘాలకు రంగు నూలు నవ్వయి చేయడానికి వీలుగా అద్దకపుకార్ఖానాలను ఏర్పాటు చేసి, వాటిని నిర్వహించటం. ఎనిమిది. చేనేతవస్త్రాలప్రాశస్త్యాన్నిగురించి ప్రచారంచెయ్యడం, చేనేతపరిశ్రమ అభివృద్ధికియితర ఎన్ని యితరవిధాలా తోడ్పడడానికి సాధ్యమయితే అన్ని విధాలా తోడ్పడటం. ప్రాథమిక సంఘాలనూ, కేంద్ర సహకార సంస్థనూ నిర్వహించే అధికారం చాలవరకు కార్మికుల హస్తగతమై వుంది ప్రాథమిక సంఘాల డైరెక్టర్ బోర్డులను, వాటి "జనరల్ బాడీ"లే ఎన్నుకుంటాయి. ఇక కేంద్రసహకార సంస్థల డైరెక్టర్లలో అధికసంఖ్యాకులు ప్రాథమిక సంఘాల ప్రతినిధులై వుంటారు వీరు కాక కొద్దిమంది రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ ఈసహకార సంస్థలకు అప్పిచ్చే కేంద్రబ్యాంకుల ప్రతినిధులుకూడా వుంటారు.

ఋణసౌకర్యాలు సంపత్సౌఖ్యాలు

ఈ చేనేత పనివారి కోఆపరేటివ్ సొసైటీలకు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకులు అప్పుపెడుతూ వుంటాయి. పనూలుఅయిన వాటా మూలధనమూ రిజర్వు నిధులకు 8 రెట్లవరకూ కూడా పిక్కొక్క వ్యక్తికు ఋణం యివ్వడం కద్దు. మామూలుగా సొసైటీల పలుకుబడి, ఆర్థిక స్తోమతనుబట్టి పనూలైన వాటాధనం రిజర్వు నిధులకు మూడు రెట్లు అయిదురెట్లవరకూఅప్పు యిస్తూంటారు అత్యవసరసందర్భాలలో సభ్యులు పద్దతుంచి సభ్యులు కానివారి జగ్గర్నుంచీ కూడా సొసైటీలు డిపాజిట్లు పుచ్చుకొంటాయి కేంద్ర సహకార సంస్థలు కాంట్రాక్టు ఏదైనా పుచ్చుకొన్నప్పుడు, ఆ కాంట్రాక్టుల ప్రకారం ప్రాథమిక సంఘాల చేనేత బట్టలు తయారుచేయించడానికి అందుకు కావలసిన నూలు అంతా ప్రాథమిక సంఘాలకు అరువు లెక్కవీయిస్తుంది.

వీటన్నిటికీ తోడు, రిజర్వుబ్యాంకు వారు నూలు కొనుగోలు నిమిత్తం కేంద్రసంస్థలకు ఋణ సౌకర్యాలు విరివిగా ఏర్పాటు చేస్తున్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధివల్ల ఇదివరకు ప్రభుత్వమూ ఎన్నడూచూపనంత ఆదరాభిమానాలను భారతప్రభుత్వం ఈనాడు చూపుతోంది. ఒక ప్రత్యేకమైన శాసనం ద్వారా మిల్లుబట్టమీద సెస్సు విధించి, తద్వారా పోగయే డబ్బును రాష్ట్రప్రభుత్వాలకు పంచిపెట్టి, చేనేత పరిశ్రమ అభివృద్ధికోసం ఆడబ్బును ఖర్చు పెట్టిస్తోంది. అన్ని రాష్ట్రాలలోనూ కార్మికులను సహకారసంఘాలలో యింతోధికంగా చేర్పించడానికీ, సహకార సంఘాల కార్యకలాపాలను విస్తృతపరచడానికీ పెద్ద పెద్ద మొత్తాలు ఋణాలుగా మంజూరు చేయబడుతున్నాయి. పాతరకపు మగ్గాలను ఆధునికీకరించడానికి కూడ పెద్ద ఎత్తున కృషిజరుగుతోంది. ఇందువల్ల బట్టల నాణ్యం ఉత్పత్తీకూడా అభివృద్ధి అవుతాయి. చేనేత కార్మికులు సాధ్యమైనంతతరకూ తమ శక్తినీ, కాలాన్నీ పూర్తిగా చేతపనికే వినియోగించడానికి వీలుగాబట్టల తయారీకి సంబంధించిన అద్దకంవగైరా యితర ప్రక్రియలను కేంద్రీకరించి, పెద్ద ఎత్తున సమష్టిగా సాగించేవిధాలు చెయ్యాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఇందువల్ల కార్మికునికి ఎక్కువ ఆదాయం, బట్టకు మంచి ధనం లభిస్తుంది. ప్రత్యేక విశయాధికారులనియామకం విక్రయ కేంద్రాలను నెలకొల్పటం, చేనేత వస్త్రాల ప్రాశస్త్యాన్ని గురించి ప్రచారం సాగించడం, దక్షిణఆగ్నేయ ఆసియా, మధ్య ప్రాచ్య దేశాలకు ఎగుమతులను అభివృద్ధి చేయడం, ఇవి ముఖ్యాంశాలుగా ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా యీరు చేయబడింది. భారతదేశం అంతటా చేనేత వస్త్రాల విక్రయ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి, అఖిల భారత చేనేత వస్త్రాల మార్కెటింగు కో ఆపరేటివ్ సొసైటీ అంటూ ఒకసంస్థ త్వరలోనే ఏర్పాటు చేయబడుతుంది.

భారత ప్రభుత్వం తయారు చేసిన ఆయా కార్యక్రమాలను జయప్రదంగా అమలు జరపడానికే కాకుండా, సాంకేతిక ఇతర విధానాల కూడా చేనేత కార్మికునికి తోడ్పడడానికి రాష్ట్రప్రభుత్వాలు పూనుకొన్నాయి. గతంలో చేనేత కార్మికులుఅనుభవించిన కష్టనష్టాలూ, అంతులేని దురవస్థలూ ఇంతటితో శాశ్వతంగానివృత్తిఅయి, చేనేత పరిశ్రమ యికనయినా ఒడుదుడుకులు లేకుండా సవ్యంగా కొనసాగుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నది. సమష్టిశ్రేయస్సుకు ఎన్నటికైనా పరమావధి సర్వోత్కృష్టమైన సాధనం.

ఢిల్లీరాష్ట్ర ప్రత్యేకత

ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23

ఢిల్లీ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీగురుముఖ్ సింగ్ నిహాల్‌సింగ్ ఢిల్లీ రాష్ట్రములో మూడేళ్ళక్రితం ఏర్పాటయిన ప్రజాప్రభుత్వం సాధించిన విజయాలను తెలియబరుస్తూ ఢిల్లీ రాష్ట్రములో ప్రజాస్వామ్యం నియమవంతం కావలసిన అవసరాన్ని వివరించారు.

భారతదేశ రాజధానీనగరం ఢిల్లీ రాష్ట్రంలోనే ఉన్నది కాబట్టి ఢిల్లీ రాష్ట్రంలోనే ఇతర రాష్ట్రాలకన్న ఢిల్లీ రాష్ట్రానికక్కడ కార్యక్షేత్రం లున్నాయనీ యితర రాష్ట్రాలకన్న ప్రత్యేకముగా దీన్ని చూడవలసియుందనీ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారు ఎక్కువ గ్రాంట్లు రూపముగా ఎక్కువ సర్వస్వతంత్రాధికారాల రూపముగా ఢిల్లీ రాష్ట్రాన్ని ప్రత్యేకస్థాయిలో ఉంచగలదని ఆశిస్తున్నానని శ్రీ గురుముఖ్ నిహాల్‌సింగ్ అన్నారు.

ఢిల్లీ ప్రభుత్వం గృహనిర్మాణ, విద్యుచ్ఛక్తి, నీటి సప్లయి వ్యవహారాలలో ప్రజలకంతో సాయపడి వారి అవసరాలను తీర్చగలిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భూమి సమస్య ఆరోగ్య విద్యా శుభకార్యాల సమస్యలు పరిష్కారములో అమోఘ శ్రమతో కృషి జరిగిందని ఆయన తెలిపారు. ఢిల్లీ కాంగ్రెసు శాసనసభా పార్టీ సమైక్యంగా వ్యవహరిస్తే యింకా యెక్కువ విజయాలు సాధింపబడేవని ఆయన అన్నారు.

ఇప్పుడు పార్టీలో కలకటి విభేదాలు లేవు కాబట్టి ముందు సమైక్యతతో రాష్ట్రం పురోగమించగలదని ముఖ్యమంత్రి ఆశించారు.

త్వరితగతిని రూపొందే నవభారత దేశం

కొద్ది సంవత్సరాలలో అగ్రరాజ్యాల స్థాయిని అందుకోగలదని నెహ్రూ

అలహాబాద్, మార్చి 23

నూతన అలహాబాద్ స్టేడియం భవనానికి శంకుస్థాపనచేసిన తర

వాడపల్లి వ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కర్దాను రేట్లు)
హైదరాబాద్ 23-3-1955

120 రేట్లు పల్లాఒక్కంటికి

వరి	110-0-0 145-0-0
వెనక్కు	23-0-0 25-8-0
జొన్నలు బియ్యం	33-6-0 36-0-0
సెనగలు	34-0-0 37-8-0
పాంబళ్లుకొత్తది	36-0-0 38-0-0
పాంబళ్లు	48-0-0 55-0-0
మూకలు	20-0-0 25-0-0
గోధుమ బియ్యం	33-8-0 34-8-0
కందులు పెద్దవి	23-0-0 24-4-0
కందులుచిన్నవి	10-8-0, 20-0-0
మినుములు	35-0-0 37-11-0
లంకలు	20-0-0 20-9-0
పెసరలు	22-8-0 22-8-0
ఉలవలు	13-8-0 13-12-0
బెల్లం	24-0-0 30-8-0
బెల్లకొన్నలు	19-8-0 21-0-0
మిరప కాయలు	100-0-0 125-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-0-0 8-0-0
చింతపండు	29-0-0 34-0-0
తనుములు	21-0-0 21-8-0
తెల్లనువ్వులు	52-0-0 58-0-0
ఇలాతిలుపుచిన్నది (నం 113)	32-0-0
బోధన్ కక్కడి (నం 13)	88-8-0
ఆముదాలు	24-6-0 24-10-0
పెద్దకందిపప్పు	33-8-0 34-0-0
చిన్న కందిపప్పు	27-8-0 28-8-0
శనగపప్పు	30-0-0 30-8-0
పెసరపప్పు	38-0-0 39-0-0
మినుపపప్పు	57-0-0 58-0-0
లంకపిండి	29-0-0

16 రేట్ల మణుము

ధనియాలు	7-0-0 7-12-0
మెంతులు	8-0-0 7-8-0
వోము	3-8-0 4-0-0

12 రేట్ల మణుము

అల్లం	6-0-0 7-0-0
రాళ్లిగడ్డ	1-8-0 4-0-0
పల్కుమూని	9-2-0 9-4-0

40 రేట్ల మణుము

నెయ్యి	100-0-0 110-0-0

ఈ వ్రకారము తూరోజు అయిన ధరలు వ్రాయంబిన్నాము. గిట్టినవర్తకులు జవచ్చును. తెప్పించుకోవచ్చును

శ్రీమతి లీలారాయ్

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గానికి రాజీనామా

కలకత్తా, మార్చి 23

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గసభ్యురాలు శ్రీమతి లీలా రాయ్ పార్టీ అధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవ్‌కు ఒక లేఖవ్రాస్తూ జాతీయ కార్యవర్గంనుండి రాజీనామాచేయ గోరుతున్నానని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఆమె రాజీనామాలేఖ న్యూఢిల్లీలో వచ్చేనెల రెండవవారంలో జరిగే జాతీయ కార్యవర్గసమావేశంలో చర్చకు వస్తుంది.

శ్రీమతి రాయ్ ప్రజాసోషలిస్టు పార్టీలో చేరేముందు ఫార్వర్డ్ బ్లాక్‌లో ప్రముఖ నాయకురాలుగా ఉండేది. [యు.పి.ఐ.]

ఢిల్లీఅసెంబ్లీలో ప్రతిపక్ష వాకౌటు

స్పీకర్ రూలింగ్‌కు నిరసనగా

న్యూఢిల్లీ, మార్చి 23

నిరాశ తీర్మానాన్ని త్రోసివేసిన స్పీకర్ వర్తనకు నిరసనగా ఢిల్లీ రాష్ట్ర శాసనసభలోని ముప్పదు ప్రతిపక్ష సభ్యులునిన్న వాకౌటు జరిపారు.

ఈ తీర్మానంలో ఢిల్లీరాష్ట్రప్రభుత్వవార్షికోత్సవాల సందర్భంలోనిన్న జాతీయ పతాకాన్ని ఎగురవేయనందుకు ప్రభుత్వాధికారుల ప్రవర్తనపై చర్చించాలని వుంది.

ఇది జాతీయ పతాకానికి అవమానకరమని ప్రతిపక్షసభ్యులు ఆరోపించారు.

స్పీకర్ శ్రీమతి డా॥ సుశీలా నయ్యర్ ఈ తీర్మానం సక్రమంగా లేదని త్రోసివేస్తూ నడుయందాలేనందున అలా జరగలేదని పేర్కొన్నది.

స్పీకరు ప్రభుత్వంలోపాల్గొని పదవిస్తూ ప్రసంగించరాదని అది మంత్రులపని అనీ ప్రతిపక్షసభ్యులన్నారు. కాని ప్రభుత్వ ప్రతినిధిగానాక, స్పీకరుగా అలా చేశానని డా॥ సుశీలా నయ్యర్ అన్నది. దానితో ప్రతిపక్ష సభ్యులు బి. డి. జోషి, రాణజంగ్ బహదుర్ సింగ్ మీర్ అహ్మద్ లు వాకౌట్ చేశారు. మిగిలిన ప్రతిపక్షం హర్షధ్వానాలుచేసింది.

అఖిలభారత చేనేత సప్తాహం

1955 మార్చి 20 మొదలుకొని 26 తేదీ వరకు

చేనేత వస్త్రములను కొనేవారికి మంచి అవకాశం

5 రూ. లు లేక అంతకంటె ఎక్కువ విలువగల వస్త్రములు కొన్న వారికి రూపాయకు రెండణాల తగ్గింపు ఇవ్వబడుతుంది.

వ్రతిఅభిరుచికీ .....వ్రతిఉపయోగానికీ

తగిన వస్త్రములు

మన్నికైనవి..... వ్రశస్తమైనవి..... అలంకారయోగ్యమైనవి

వ్రసిద్ధికెందిన గచ్చాల చీరెలు, కోస్టీ చోకన్లు, సూపర్ ఫైన్, ధోవతులు కోటింగులు, షర్టింగులు, బెడ్‌షీట్లు, ధరీలు, ఇంకా ఇతర ఉపయోగములకు పనికివచ్చు వస్త్రములు.

వ్రశస్తమైన హిమ్రూ, కుమ్రూ- చౌకగా మన్నికగా ఉండే క్యాంశెట్లు. గన్‌ఫౌండ్రీలోని వ్రభుత్వ కుటీరపరిశ్రమల విక్రయశాలలో లభించగలవు.

నారాయణగూడా, సుల్తాన్‌బజారు, సికింద్రాబాదులలో ఉన్న హైద్రాబాదు చేనేతవస్త్రవారల సహకార కేంద్రసంఘంయొక్క విక్రయశాలలలోను, జిల్లాలలోఉన్న చేనేతసహకారసంఘాల దుకాణములలోను అమ్మకమునకు లభించగలవు.

హైద్రాబాదు ప్రభుత్వ వాణిజ్యపరిశ్రమలశాఖ,
డైరెక్టరుచే జారీచేయబడినది.

నేటి రాత్రి నేటి రాత్రి
మ్యూజికల్ పిక్చర్స్
'యాస్మిన్'
తారలు: వైజయంతిమాల, సురేష్, జయంత్, మారుతి.
అశోక్ అండ్ కమల్
హయిద్రాబాదు. హయిదరాబాదు.
CIMA రాజశ్రీ రిలీజ్.

10 వ సంయుక్త వారం.
రాగిణి చిత్రాస్
'అర్ధాంగి' తెలుగు
సావిత్రి, నాగేశ్వరరావు, శాంతకుమారి, కుటుంబరావు.
సాగర్ రాజేశ్వర్
హయిద్రాబాదు. సికింద్రాబాదు.
రాజశ్రీ రిలీజ్.
Kima.

శ్రీమతి లీలారాయ్

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గానికి రాజీనామా

కలకత్తా, మార్చి 23

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గసభ్యురాలు శ్రీమతి లీలా రాయ్ పార్టీ అధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవ్‌కు ఒక లేఖవ్రాస్తూ జాతీయ కార్యవర్గంనుండి రాజీనామాచేయ గోరుతున్నానని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఆమె రాజీనామాలేఖ న్యూఢిల్లీలో వచ్చేనెల రెండవవారంలో జరిగే జాతీయ కార్యవర్గసమావేశంలో చర్చకు వస్తుంది.

శ్రీమతి రాయ్ ప్రజాసోషలిస్టు పార్టీలో చేరేముందు ఫార్వర్డ్ బ్లాక్‌లో ప్రముఖ నాయకురాలుగా ఉండేది. [యు.పి.ఐ.]

ఢిల్లీఅసెంబ్లీలో ప్రతిపక్ష వాకౌటు

స్పీకర్ రూలింగ్‌కు నిరసనగా

న్యూఢిల్లీ, మార్చి 23

నిరాశ తీర్మానాన్ని త్రోసివేసిన స్పీకర్ వర్తనకు నిరసనగా ఢిల్లీ రాష్ట్ర శాసనసభలోని ముప్పదు ప్రతిపక్ష సభ్యులునిన్న వాకౌటు జరిపారు.

ఈ తీర్మానంలో ఢిల్లీరాష్ట్రప్రభుత్వవార్షికోత్సవాల సందర్భంలోనిన్న జాతీయ పతాకాన్ని ఎగురవేయనందుకు ప్రభుత్వాధికారుల ప్రవర్తనపై చర్చించాలని వుంది.

ఇది జాతీయ పతాకానికి అవమానకరమని ప్రతిపక్షసభ్యులు ఆరోపించారు.

స్పీకర్ శ్రీమతి డా॥ సుశీలా నయ్యర్ ఈ తీర్మానం సక్రమంగా లేదని త్రోసివేస్తూ నడుయందాలేనందున అలా జరగలేదని పేర్కొన్నది.

స్పీకరు ప్రభుత్వంలోపాల్గొని పదవిస్తూ ప్రసంగించరాదని అది మంత్రులపని అనీ ప్రతిపక్షసభ్యులన్నారు. కాని ప్రభుత్వ ప్రతినిధిగానాక, స్పీకరుగా అలా చేశానని డా॥ సుశీలా నయ్యర్ అన్నది. దానితో ప్రతిపక్ష సభ్యులు బి. డి. జోషి, రాణజంగ్ బహదుర్ సింగ్ మీర్ అహ్మద్ లు వాకౌట్ చేశారు. మిగిలిన ప్రతిపక్షం హర్షధ్వానాలుచేసింది.

మద్రాసు-ఆంధ్ర సరిహద్దులు

నూతన మంత్రివర్గం ఏర్పడిన తరువాత పరిష్కారం

మద్రాసు, మార్చి 22

మద్రాసు శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బడ్జెటు చర్చలో రాష్ట్రసరిహద్దుల్ని పునర్నిర్మించి రాష్ట్రంలోని తమిళేశ్వరప్రాంతాలను విడచి యితర రాష్ట్రాలలోని తమిళప్రాంతాలను చేర్చజూపాలని సూచించే కోతతీర్మానానికి సమాధానమిస్తూ రాష్ట్రాలపునర్నిర్మాణకమీషన్ నివేదిక చేరేముందు రాష్ట్ర సరిహద్దుల్ని మార్చడానికి మద్రాసుప్రభుత్వం ఎట్టివర్యనూ గైకొనలేదన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలోని చిత్తూరుజిల్లా విషయమైకలసరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి నూతన ఆంధ్ర మంత్రివర్గం ఏర్పడిన తరువాత వారితో సంప్రదించి సంప్రదింపుకోవచ్చు నని ఆశాభావం వెలిబుచ్చారు. ఈ విషయాన్ని పరిష్కరించడానికి మద్రాసు వర్గంతోపని లేదని అన్నారు.

అణు ఆయుధాల విధ్వంసం

హైద్రాబాద్ శాసన సభ్యుల విజ్ఞప్తి

హయిద్రాబాద్, మార్చి 22

హయిద్రాబాద్ రాష్ట్రశాసనసభా సభ్యులు 67 మంది అగ్ర రాజ్యాల అణుఆయుధాల నిల్వలను ధ్వంసం చేసి ఆయుధాల ఉత్పత్తిలో పోటీ పడటాన్ని మానివేయవలసినదిగా కోరారు.

వీరు తమఅపీల్‌లో అణు యుద్ధం ప్రపంచ విధ్వంసకారి కాగలదని అణు ఆయుధాలు అట్టియుద్ధానికే దారితీయగలవని శాంతి కాముకులం కాయుధాల ద్వేషిస్తున్నారని పేర్కొన్నారు.

ఈవిజ్ఞప్తిపై శ్రీమతి సరోజినీ నాయుడు, పి-డి- దేశ్‌పాండే, శరణగౌడ మొదలగు ముఖ్యులు కలరు.

అగ్గిపెట్టెల తయారీలో శిక్షణ

హయిద్రాబాదు, మార్చి 22

అఖిలభారత ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డువారు అగ్గిపెట్టెల తయారీని ఒక కుటీరపరిశ్రమగా అభివృద్ధి పరచడానికి నిశ్చయించారు. పైన్స్ పట్టభద్రులకు ఈ పరిశ్రమలో కలకత్తా సమీపములో వున్న పోదేపూరు ఖాదీ పరిష్ఠాన్‌లో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు జరిగింది- శిక్షణనకు యములో అభ్యర్థులకు నెలకు రూ- 60 స్టయిఫండు యివ్వబడుతుంది. పరిగణింపబడిన సంస్థలద్వారా గాని లేక రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు ద్వారాగాని వచ్చినఅభ్యర్థులకు ప్రవేశముంటుంది. యోగ్యతలున్నట్లయితే వ్యక్తిగతంగా కూడా ఎన్నిక చేయబడుతుంది. శిక్షణకాలం 3 లేక 4 నెలలు- 1955 ఏప్రిల్ 1నుండి శిక్షణ మొదలవుతుంది. శిక్షణలో 25 మంది అభ్యర్థులకు అవకాశం ఉంటుంది.

స్వర్గీయ భాగ్యరెడ్డి స్మారక సభ

హైద్రాబాద్, మార్చి 23

మార్చి 25వ తేదీ శుక్రవారము సాయంత్రము 5గంటలకు ఆదిహిందూ భవనముకద్ద శ్రీ యస్. ఆర్. బాబయ్యగారి అధ్యక్షతలో పూజనీయ భాగ్యరెడ్డి వర్మగారి ఆత్మశాంతికోరకై భగవంతునితో ప్రార్థింపబడును. ఆదిహిందూ సోషియల్‌సర్వీస్ లీగ్ విషయాలపై చర్చింపబడును. హరిజనసోదరులు సభలో పాల్గొనవచ్చును.

శ్రీ ఆరిగె రామస్వామి డిప్టి మినిస్టర్, శ్రీ శంకర్‌దేవ్ డిప్టి మినిస్టర్, శ్రీ బుట్టి రాజారామ్, శ్రీమతి రాజకుమారిదేవి, శ్రీ డి. రామస్వామి, శ్రీ అర్జున్‌కుమార్, శ్రీమతి సుమిత్రాదేవి శ్రీ రామానుజాచారి, శ్రీ జానం వీరస్వామి మరియు యితర హరిజననాయకులు ఉపన్యసించెదరు. శ్రీ యం. జేయరావాచార్యగారు అంటరాతనముపై బుర్రకథ చెప్పెదరు.

ఆంధ్రసారస్వత పరిషత్తు

అధ్యక్షుల ఉగాదినాడు పరిషత్కార్యాలయములో సాయింత్రం 6-30 లకు శ్రీ బూర్గులరామకృష్ణరావుగారి అధ్యక్షతన ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి శిష్యుడగు ఆచార్య యజ్ఞనారాయణ శాస్త్రిగారి పద్యాలిక కదేరిగుండును.

శ్రీ ఆయుర్వేద ధర్మవైద్యశాల

1953-54 సంవత్సర నివేదిక

సికింద్రాబాద్, మార్చి 23

కంజరగూడెం, సికింద్రాబాద్‌లో నెలకొన్న పురాతన ఆయుర్వేద వైద్యాలయముయొక్క ధర్మకర్తలు శ్రీ అమ్మనబోలు రాజయ్య శ్రేష్ఠిగారు డాక్టర్ వై. యస్. తిమ్మరాజుగారు 1953-54 సాంవత్సరిక నివేదికను అర్పించుచున్నారు. సికింద్రాబాద్ వర్తక ప్రముఖులు శ్రీ గోపిసెట్టి రత్నయ్య శ్రేష్ఠిగారు, సేఠ్ ముకుందాస్ బన్సీలాల్ భవానీగార్లచే నిర్మింపబడిన భవనమునందు యీవైద్యాలయము జయప్రదముగ ప్రజాసేవ జేయుచున్నది ఈసంస్థకు పరిసరమునందున్న స్థలము ధార్మిక వర్తక బృందము ధనసహాయము వినతి కాలములో వైద్యాలయమునకు స్వాధీనపరతురని కార్యకర్తలు ఆశిస్తున్నారు. , మొత్తము చికిత్సింపబడిన సంఖ్య 68,693ఇందులో నూతనరోగుల సంఖ్య 19733 పైసంఖ్యలో పురుషులు 16,660, స్త్రీలు 17634, శిశువులు 34390

ఆర్థికముగ ఈసంస్థకుగల మొత్తం ఆదాయము రు. 4,242-10-9 ఔషధములకు, రూ. 1097-2-7; జీతములు, 2910-0-0 బిల్లర ఖర్చులు, 215-11-4 దీని మొత్తము ఆస్తి రూ.40572-0-4.

పూర్వపు ఆరోగ్య శాఖామంత్రి గారైన పూల్‌చంద్ గాంధిగారు యీ వైద్యాలయమును 1952 వ సంవత్సరములో దర్శించి యీ వైద్యాలయము నిర్వర్తించు కార్యమును అమూలాగ్రముగ పరిశీలించి తగిన గ్రాంటుమంజూరు యుండిరి. కాని ప్రభుత్వపు వైద్యశాఖా సంఘము దీనికి నెలకు హోలీ రూపాయలు 100చొప్పున స్థిరపరచిరి. గౌరవనీయులగు వైద్యశాఖా మంత్రిగారు, వారి కార్యనిర్వాహక సంఘమువారు యీవైద్యాలయమును ఒకసారి ప్రత్యక్షముగాపరిశీలించి, ప్రస్తుతమందు యిచ్చుగ్రాంటును వృద్ధిచేయగలందులకు కార్యకర్తలు ప్రార్థింపయున్నారు.

ఆయుర్వేద ధర్మ వైద్యశాలకు విరాళం

సికింద్రాబాద్, మార్చి 22

సికింద్రాబాదు కంజరిగూడెంలోని ఆయుర్వేదధర్మవైద్యశాలకు శ్రీఅమ్మనబోలు రాజయ్య శ్రేష్ఠిగారు పితామహ ప్రాయశ్చిత్త నమయమున రూ. 100, హోలీలు 18-3 1955 రోజున విరాళముగా నమర్పించి నందులకు ధర్మకర్తలు డా॥వై. యస్ తిమ్మరాజుగారు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

పాఠశాలను మూయించిన తేనెటీగలు

మురాదాబాద్, మార్చి 23

ఉద్రిక్తతలోనున్న తేనెటీగల జట్టు యిక్కడొక ప్రాథమిక పాఠశాల మూడు రోజులపాటు మూసివేయబడేటట్లుచేసినది.

తేనెకొరకు ఆశ్రయంగా ఒక బాలుడు తేనెపట్టును రాతితోకొట్టగా తేనెటీగలు చెలరేగి ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని చుట్టముట్టినవి. వారు బల్లలు, గొంగళ్ళక్రింద దాగవలసివచ్చింది.

కొందరు బాలురకు తేనె టీగలు కుట్టి వుండుగా ఉబ్బడం జరిగింది.

అఖిలభారత స్థానిక సంస్థ సర్వ సభ్య సమావేశం

హయిద్రాబాదు, మార్చి 22

సికింద్రాబాదు మేయర్ ఎస్.ఆర్ వెంకటేశం ఎస్. భోజ్‌రాజ్, గోవిందదాస్ మెహతా, షహాబుద్దీన్ అహమద్‌ఖాన్ అఖిలభారత స్థానిక సంస్థ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రోత్తధిల్లీనుండి తిరిగి వచ్చారు

పన్నుల విధారణ సంఘ సిఫారసుల దృష్ట్యా స్థానికసంస్థ ఆర్థికవిషయాలకు సంబంధించిన పెక్కు తీర్మానాలు ఈ సమావేశములో చేయబడినవి.

విద్యార్థినిధి సహాయార్థం నాటక ప్రదర్శనాలు

హయిద్రాబాద్, మార్చి 23

భారతీయ కళాసమితి హయిద్రాబాద్‌శాఖ రఫీఅహమ్మద్ విద్యార్థి మెమోరియల్‌నిధి సహాయార్థం ఏప్రిల్ 9, 10 తేదీలలో బషీర్ బాగ్‌లోని లేడీహైదరీక్లబ్‌వద్ద వినోద కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఫరీదా అకిం, వసీంలగాత్రం, గోపాలరాజ్ భట్ నృత్యం, రెండు నాటకాలు అప్పుడు ఏర్పాటుచేయబడును.

రేడియో

హైద్రాబాద్

శుక్రవారం, మార్చి 25

411.0మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 *సుప్రభాత్ (రికా), 6-55 కార్యక్రమసమీక్ష, 7-00 కె.వా 7-15 హెచ్. ఎస్. గురురాజాచార్ 7-45 కార్దూల్‌సింగ్ సాహెబ్‌సింగ్: తబ్లా, 8-00 ఆం.వా, 8-15హిం.వా, 8-30 ఉగాది సాహిత్యగోష్ఠి (విజయవాడనుండి రిలే), 9-15 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 *భక్తిగీతాలు(రికా), 12-50 సు.వా, 1-00 మహిళా సమాజము, మైసూనాయకథ స్వాగతమామున్నవద్య, గేయాత్మక స్వాగతరూపకము సుగాత్రి, సంగీత వాటిక రచన: సి. నారాయణ రెడ్డి, 1-45 చేనువు (రికా), 1-50 కె.వా, 2-00 *ప్రసార సమాప్తి.

సా॥ 5-30 *సుశీలానంజాండయ్య: క్రుమ్రీ 5-45 కార్దూల్‌సింగ్, సాహెబ్‌సింగ్. ఫుఖ్‌వాజ్, 6-00 మరాటీలో కార్యక్రమము, 6-30 సారంగి (రికా), 6-40 స్థానిక ప్రకటనలు. 6-45 గ్రామసీమ పంచాంగపఠనము, 7-00 కె.వా, 7-15 గ్రామసీమ పల్లెపాట్టుల ఉగాది పండుగ ప్రసంగము ఎ. వీరభద్రరావు ఉగాదిపాటలు, 7-45 క.వా, 8-00 మద్రాస్‌వలె, 9-00 ఆం.వా, 9-15 ఉ.వా, 9-30 సరళ సంగీత్ (రికా), 9-50 కార్దూల్‌సింగ్ సాహెబ్‌సింగ్: ఫుఖ్‌వాజ్, 10-15 సుశీలా నంజాండయ్య: ఖయాల్, 10 30 *ప్రసార సమాప్తి.

రేడియో చేనేతవార కార్యక్రమము

హైద్రాబాద్, మార్చి 22

చేనేత వార సందర్భంలో దినవ పేర్కొనిన ఉపన్యాసాలు హైద్రాబాద్ రేడియోనుండి ప్రసారం కాగలవు.

24-3-55 "హైద్రాబాదుయొక్క చేనేత వస్త్రములు
—శ్రీ కే. బి. విద్యాసాగర్.

25-3-55 " హయిద్రాబాదులో చేనేత సహకార సంఘాలు
—శ్రీ కొండా లక్ష్మణ్.

26-3-55 మన జాతీయ ఆర్థిక వ్యవస్థలో చేనేత ప్రాముఖ్యం
—శ్రీ మల్లప్పకొల్లూరు క

వెనుకబడ్డవారి మహాసభ

మార్చి 31 నుండి హయిద్రాబాద్‌లో

హైద్రాబాద్, మార్చి 23

సాంఘిక సేవాశాఖ ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ అధ్యక్షుడుగా అడ్వొకేట్ శ్రీరాములు ప్రధాన కార్యదర్శిగా, రామారావు, కరణ్ భగిరాథ, డి. ముత్యాలు కార్యదర్శులు, తేజ్ సింగ్ రతూడ్, కాశీరాం, శ్రీమతి స్వరాజ్యలక్ష్మి ఉపాధ్యక్షులుగా రామన్న నెలకొలిపిన తరగతులు, కెడ్యూల్డు కాస్ట్సు, ట్రైబ్స్, మాజీ శాసనసభ్యుల సమావేశానికి ఏర్పాట్లు చేయడానికి ఒకఆహ్వాన సంఘం ఏర్పడినది.

కేంద్రమంత్రి శ్రీ జగజీవనరాంగాని కాకాసాహెబ్ కాలేల్కర్‌గాని ప్రారంభోత్సవంచేసే ఈసమావేశ మార్చి 31, ఏప్రిల్ 1,2 తేదీలలో రాజా ప్రతాప గిర్జీ కోఠిలో జరుగును.

ఈసందర్భంలో పైకార్యక్రమాలన్నీ ఫెడరేషన్‌పరిపడగలదని తెలుస్తున్నది.

పోకల వన్ను ?

సోలిపురం, మార్చి 18

వనపర్తి తాలూకాలో చేరిన సోలిపురం గ్రామపట్వారి తిర్మల్‌రావుగారు ప్రతి సంవత్సరము దుకాణము ఒక్కంటికి 0-3-3 ప్రకారం పోకల వన్ను అని వసూలు చేయుచున్నట్లు తెలుస్తున్నది. ఈవన్ను యొక్కడకూడచూడలేదు. ఈ విషయము గమనించి ప్రభుత్వంవారు వెంటనే తగువర్య తీసుకొని అట్టివన్నును తిరిగి యిప్పించవలెనని గ్రామప్రజలు కోరుచున్నారు.

ఒకే పర్యాయము:
కమల్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాదు.
చౌదరి హనుమాన్ నాగేశ్వర్
వరంగల్ రాయచూర్ కొత్తగూడెం.
Tiupix చమ్రియా విడుదల.


రేపే గొప్ప విడుదల.
3-15, 6-15, 9-30 గంటలకు.
వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జీవన్, ముబారక్.
ఫిలిస్థాన్ వారి అద్భుతమైన సంగీత చిత్రము.
'నాగిన్'
[గేవాకలర్‌లో నృత్యములు]
దిల్‌షాద్ దీపక్ మహల్
హయిద్రాబాదు. హయిద్రాబాదు.
అడ్వాన్సుబుకింగ్: అన్ని తరగతుల టికెట్లు గం॥ 11 నుండి 1 గం॥ వరకు దొరుకును.
ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్సు (ఇండియా) లిమిటెడ్ బెంగుళూరు.

నేడే 6-30 గం॥ గొప్ప విడుదల.

మిక్కిలి క్షోభమును పుట్టించెడు చిత్రం.
'చిరాగెచిన్'
తా॥ సుమిత్ర, మహిపాల్, విజయలక్ష్మి.
దర్శకత్వం: సి. యమ్. త్రివేది.
సంగీతము: యస్. యస్. త్రిపతి.
రాయల్ చిత్ర కృష్ణా
హైద్రాబాదు. సికింద్రాబాదు. హైద్రాబాదు.
(Screen) ఫిలిమ్ షో రిలీజ్.

లండన్ బస్ వర్కర్లన మ్మె

భారతీయునికి ఉద్యోగమిచ్చినందుకేనని రాజ్యసభలో శ్రీమతి మీనన్ వివరణ

న్యూ ఢిల్లీ, మార్చి 23

లండన్‌లోని లెస్టర్ బోంబిచేలో ఒక భారతీయుని బస్ కండక్టర్‌గా నియమించినందుకు నిరసనగా బస్ వర్కర్లు సమ్మెచేసిన మాటవాస్తవమేనని యిదంతా జాతుల వైషమ్యం ప్రాతిపదికగా జరిగినది కాదనీ దీనికి పూర్తిగా ఆర్థిక విషయాలే కారణాలనీ నేడు రాజ్యసభలో శ్రీ మహంతి ప్రశ్నకు విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు. ఇండియన్ వర్కర్లను నియమిస్తే అక్కడి కార్మిక స్థితిగతులు చెడిపోగలవని లండన్ బస్‌వర్కర్లు భావించారట. అసలు 100 స్థానాలుఖాళీఅన్నాయనీ ఒక భారతీయుని ఆఖాళీలోచేస్తేఇతరులను భారతీయులను నించడం జరుగగలదనే భయంతో బస్ కార్మికులుసమ్మె చేశారనీ ఆమె వివరించారు.

మిఖ్‌లాండ్స్‌లో కార్మికుల పరిస్థితులను పరిశీలించి నివేదించాల్సిందిగా భారత హైకమీషనర్‌ను బ్రిటిష్ ప్రభుత్వం కోరిందిగాని అన్ని విషయాలూ ఆలోచించిగాని బ్రిటిష్ ప్రభుత్వ కోర్కెను మన హైకమీషనర్ ఆమోదించదలచలేదనీ యీ విషయాన్ని ఆమె భారత ప్రభుత్వంతో సంప్రదిస్తున్నదనీ మరో ప్రశ్నకు శ్రీమతి మీనన్ అన్నారు.

నిర్వాహకులకు నెహ్రూ చివాట్లు

అలహాబాద్ నూతన రైల్వే స్టేషన్ శంకుస్థాపనంలో

అలహాబాద్, మార్చి 23

"నిరర్థకమైన విర్పాట్లు"కు గాను అలహాబాద్ నూతన రైల్వేస్టేషన్‌కంకుస్థాపనోత్సవ నిర్వాహకుల్ని ప్రధాని నెహ్రూ చివరినిల్చారు.

లౌడ్‌స్పీకర్లు తరచుగా చెడిపోయి, పెద్ద జనసమూహం ఓర్పుకు పరీక్ష పెడంచాని నెహ్రూ కోపోద్రిక్తులైనారు.

పారిపోవ్రకాంతపరచడానికి నెహ్రూ లేవగా తిరిగి మైక్ చెడిపోయింది.

"మీ అనమర్థత, నిరర్థకమైన విర్పాట్లుచూసి ఆశ్చర్య పోయాను" అని నెహ్రూ అన్నారు.

తరువాత మైక్‌ను సవరించగా నెహ్రూ ప్రసంగించారు. (యు-పి-ఐ)

ఫ్రాంటియర్ మెయిల్ ప్రమాదం

గండం తప్పినవారిలో శ్రీ హెచ్. డి. రాజా ఎం. పి

న్యూఢిల్లీ, మార్చి 23

నిన్న ఫ్రాంటియర్ మెయిల్ ప్రమాదములో కొద్దిలో గండము తప్పినవారిలో శ్రీహెచ్. డి. రాజా, ఎం. పి. ఒకరు.

ఈ సంఘటనపై చర్చను లేవాలని రాజ్యసభలో శ్రీ వి. కె. ధాగే ప్రయత్నము చేశారు.

త్వరలో ప్రభుత్వం ప్రకటనచేస్తుందని తెలుస్తున్నది.

(యు. పి- ఐ)

దేశంలో 15 జనతా కళాశాలలు

బహుశా హైదరాబాద్‌లో కేంద్ర మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 23

ఈదేశ లోకసభలో విద్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి డా॥ దాస్ ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ రాష్ట్రాల్లో యిప్పటికి 15 జనతాకళాశాలలు స్థాపించబడ్డాయని తెలిపారు.

వీటిలో 2 బిహారు బెంగాల్‌లో మూడు యు. పిలో, రెండు మైసూరులోను, ఒక్కొక్కటి అస్సాం, బిహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, హైదరాబాద్, రాజస్థాన్, భోపాల్, ఢిల్లీల్లోనూ స్థాపించబడ్డాయి.

విద్యార్థులుల్లో నిరుద్యోగం తొలగించేందుకుగాను గ్రామాల్లో ఉపాధ్యాయులుగా 68355 మంది రిక్రూట్ చేసుకోబడినట్లుకూడా ఆయన నేడు తెలిపారు. ఈ స్కీముకు కేంద్రం భాగంగా 4.42 కోట్లు మంజూరయ్యాయనికూడా ఆయన అన్నారు.

దేశంలో మేనేజ్‌మెంటును శాస్త్రీయస్థాయిలో నడిపించేందుకు వీలుగా కేంద్ర మేనేజ్‌మెంటు ఇన్‌స్టిట్యూట్ నేను నిర్వాటుచేయాలని ప్రభుత్వం తలపెడుతున్నట్లుకూడా శ్రీదాస్ తెలిపారు. సంస్థా నిర్వహణ, పరిపాలన, పౌరజీవితంలో వాయుకత్వం మున్నగు అనేక విషయాలపై యీ కాలేజీలో మూడునెలల శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది బహుశా హైదరాబాద్‌లోనో లేదా బెంగుళూరులోనో స్థాపించబడవచ్చునని ఆయన తెలిపారు.

36 డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం

1954-55లో జరిగిన కృషి

న్యూఢిల్లీ, మార్చి 23

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో సమాచారశాఖా మంత్రి డా॥ బి. వి. కేస్కార్ ప్రభుత్వఫిల్మ్ డివిజన్ వారిచేటికి 31 డాక్యుమెంటరీ చిత్రాలు తయారుచేశారనీ ప్రయిటేటు నిర్మాతలు మరో 6 చిత్రాలు తయారు చేశారనీ తెలిపారు.

ఇది 1954-55లో జరిగిన కృషి.

అమ్మకానికి చక్కెర విడుదల

న్యూఢిల్లీ, మార్చి 23

1955 ఫిబ్రవరి 16 నుండి మార్చి 7 వరకుగల కాలంలో అన్నిస్థాయిల అత్పత్తిలోను సగంవరకు అంటే 1,00,000 టన్నుల చక్కెరను అమ్మకానికి విడుదల చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

పత్రికా సమావేశంలో బడ్జెటు

కరాచి, మార్చి 23

1955-56 సంవత్సరపు పాకిస్థాన్ బడ్జెటును ఆర్థిక మంత్రి మహ్మదలీ ఈనెలాఖరులో పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రవేశపెడుతారని తెలుస్తున్నది

గత అక్టోబరు 24న గవర్నర్ జనరల్ పార్లమెంటును రద్దుచేసి వున్నందున బడ్జెటును ఆయన ఆమోదిస్తారు.

---

40 వేల మణుగుల అమెరికా నెయ్యి రాక

కలకత్తా, మార్చి 23

40 వేల మణుగుల అమెరికానెయ్యి యిప్పుడే కలకత్తా నౌకాశ్రయంచేరుకుంది. ఇది భారత ప్రభుత్వ ఆహార శాఖ ప్రాంతీయ డైరెక్టరుకు అందజేయబడగలదు.

ఇది అమెరికా ప్రజలు ఉదితంగా పంపిన నెయ్యి. ప్రభుత్వం యీ నెయ్యి విక్రయ లూయిస్ మారో అన్నాడియాకు అందజేస్తే ఆయన పేదలకు ఉదితంగా పంచుతారు.

స్థానికవార్తలు

బ్యాంకాఫ్ ఇండియా లూటీకేసు విచారణ సందర్భంలోఅనారోగ్య కారణంగా కొంతకు సాక్షులు రానందున విచారణ ఏప్రిల్ 4 న జరుగుచూ వడింది.

సికింద్రాబాద్ కె-ఇ-ఎం ఆసుపత్రి విస్తరణకు 25వతేదీసాయింత్రం 5-30 లకు బోయిగూడా పౌరకస్టమ్స్ ఆఫీసువద్ద ముఖ్యమంత్రి రాజకృష్ణారావుగారు శంకుస్థాపన కావిస్తారు.

రాజాబహద్దర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల ప్రాకార నిర్మాణోత్సవం మార్చి 25 ఉదయం 8-45 లకు రాజా మహబూబ్‌కరన్ బహద్దర్ సమక్షంలో ప్రారంభించబడుతుంది.

శ్రీనివాస బాలాజీ భవనంలో ఉగాది సందర్భంగా శ్రీ శ్రీనివాస బాలాజీభవనంలో సాయింత్రం 5-45 లకు పూజ, పంచాంగశ్రవణం డా॥ వి. రంగాచార్యులు గారి అధ్యక్షతన జరుగును. తిరుమల దేవస్థానం వారు ప్రచురించిన తెలుగుపంచాంగంకూడా దొరుకును.

మామూలుగా జరిగే శనివారపు ఉపన్యాసం ఈమారు 26 తేదీన అశ్వనాత్మావిచారంపై శ్రీదండు వెంటయ్యగారి అధ్యక్షతన మహావిద్వాన్ శ్రీ అమరనాథశాస్త్రి గారిచే జరుపబడును

పి.సి.సి. సబార్డినేట్ కమిటీల ఎన్నికలు

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ సబార్డినేట్ కమిటీలకు ఎన్నికలతేదీల వ్యవధిని అధ్యక్షులు పొడిగించారు. బడ్జెట్ (అసెంబ్లీ) సెషన్ ఏప్రిల్ 15 వరకు పొడిగించబడడంవల్ల ఈమార్పు చేయబడింది.

ఈవిషయాన్ని పి.సి.సి. కార్యవర్గం ఏప్రిల్ 2 ఉదయం గాంధీభవన్‌లో సమావేశమై చర్చిస్తుంది.

జనగామ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం

హైదరాబాద్, మార్చి 23

రైల్వే క్లెయిమ్స్ కమీషనర్ అహ్మదలీఖాన్ జనగాము రైలుప్రమాదంలో చనిపోయిన ఎ. జి. ప్రసాదరావు అనువ్యక్తి భార్యకు, తల్లికి ఐ. జి. 5545లు నష్టపరిహారంగా ఇవ్వాల్సిందిగా తీర్పునిచ్చారు. క్లెయిమెంట్ల తరఫున మనోహరరావ్ న్యాయవాది వాదించారు.

జాతీయ స్వచ్ఛంద సైనికదళం

హైదరాబాద్ రాష్ట్రంలో శిక్షణ శిబిరాలు

హైదరాబాద్, మార్చి 23

ఈ సంవత్సరం మేనెల మొదటి వారంనుండి హైదరాబాద్ రాష్ట్రంలో జాతీయ స్వచ్ఛందసైనికదళం నేషనల్ వాలంటీర్ ఫోర్సు శిక్షణ శిబిరాలు నడుపబడవచ్చు. ప్రతిజిల్లాలోను 500 మంది వాలంటీర్లకు 30 రోజుల శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రధానంగా హైదరాబాద్, ఉస్మానాబాదు జిల్లాల్లో రెండు శిబిరాలు నడుపుటకు ఉద్దేశించబడింది. ఇవి ప్రాంతీయ సైనికదళాలకు చెందిన కేంద్ర సలహాసంఘపు సిఫారసుల ప్రకారం, దీనికి సంబంధించిన స్కీములో ఒక భాగంగా ఏర్పాటుయినది. ఈ స్కీముప్రకారం మొత్తం ఇండియాలో వచ్చే 50 జిల్లాలో సంవత్సరానికి లక్షమంది ప్రకారం 5 లక్షల మందికి సైనికశిక్షణ ఇవ్వబడుతుంది. ఇందుకుగాను సంవత్సరానికి ఒక్కొక్కటి 500 మందికల 200 క్యాంపులు ఏర్పాటు చేయబడుతాయి. ఇందులో ఇచ్చే శిక్షణ ప్రాంతీయ సైనికదళానికి ఇచ్చే శిక్షణవలె ఉంటుంది. ఈ శిక్షణలో నర్సింగు మహిళల స్వాయం, ఫీల్డుఇంజనీరింగు విద్య, ప్రథమ చికిత్స, ఆరోగ్యం, ఆయుధములు లేకుండా డిల్లు వ్యాయామం, డేరాలు నాటడంమొదలయినవి చేరియుంటాయి.

ఇది దేశరక్షణార్థమై సైన్యమును పెంచే ఉద్దేశములో కలిపెట్టబడలేదు. కేవలం జాతీయసేవలో ప్రజలకు శ్రద్ధ కలిగిస్తూ, క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం మొదలయిన భావాలు వారిలో కలిగించడమే దీని ముఖ్యోద్దేశమై యున్నది. శిబిరములు వెలకొల్పే ప్రదేశాలు సాధారణంగా కమ్యూనిటీ ప్రాథమిక ప్రాంతాలలోను, జాతీయ విజ్ఞాన కేంద్రములు నడిపేవంలోను ఉంటాయి. ఇందుకు కారణం ఈ శిక్షణపొందేవారు జాతీయ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనుటకు వారికి అవకాశం కల్పించడమే. 34 ట్రైనింగు దశాలచేత శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రతియొక్కదళం సంవత్సరంలో 6 శిబిరములను అర్గనైజ్ చేస్తుంది. వీటిని అర్గనైజ్ చేసే విషయంలో ఈ ట్రైనింగుకు మిక్కిలి అనుకూలమైన బుకు పుకూడా ఆ దళంవారు దృష్టిలో ఉంచుకుంటారు.

ఈ జాతీయ స్వచ్ఛంద సైనికదళంలో శిక్షణ పొందుటకు చేరదలచుకున్న వ్యక్తులు మిలిటరీలోగానీ లేక ఇతరమైన ఏ నిర్బంధ సేవలోగాని శాశ్వత రీత్యా చేరవలసిన అగత్యం ఉండదు. అయినా వారు భూకంపాలు వరదలు వంటి అత్యవసర సందర్భాలలో దేశానికి సేవచేయడానికి కోరబడినట్లయితే సిద్ధంగా ఉండుటకువారు అంగీకరించినట్లుగా ఒక ప్రతిజ్ఞా పత్రముపై వారు సంతకము చేయుటకు కోరబడుతారు. మంచి పేరుసంపాదించుకున్న వారిని అభినందిస్తూ, వారికి యోగ్యతా పత్రములు ఇచ్చుటకుకూడా కలపెట్టబడింది.

మాజీ సైనికులు, మాజీ యన్-సి-సి-వారు కాక 18 40 సంవత్సరముల మధ్య వయస్సుండి, శరీరదార్ఢ్యం కల వారు ఇందులోచేరుటకు అర్హులు. ఇందులో చేరదలచుకొన్నవారు సంవత్సరంలో అధిక్యముగా 300 లోపాల వరకు శిక్షణ పొందవలసి ఉంటారు. శిక్షణ పొందుతున్నప్పుడు వారికి సైనికోపకరణం వర్తించదు కాగా శిక్షణ పూర్తి అయిన తరువాత ఏ విధమైన సైనిక సేవలో చేరుటకుకూడా పిలువబడరు.

శిక్షణ పూర్తి అయిన తరువాత వారికి రూ. 15లు జేబు ఖర్చుకింద ఇవ్వబడుతాయి. క్యాంపులలో ఉన్నప్పుడు వారికి ఉచితంగా రేషనులు, గుడారములు పొందుపరచి ఇవ్వబడుతాయి.

చలనచిత్రగోష్ఠి

తనకు చాల ప్రయోజనాన్ని చేకూర్చిందని చాంగ్‌హూ వివరణ

హైదరాబాదు, మార్చి 23

ఇటీవల న్యూఢిల్లీలోజరిగిన చలనచిత్రగోష్ఠిలో చైనాపిల్ము పరిశీలకవర్గ నాయకుడుగా పాల్గొన్నచాంగ్‌హూయిహూ ఒక ఇంటర్వ్యూలో ఈ గోష్ఠిలోని చర్చలవలన తాముచాలప్రయోజనాన్ని చేకూర్చుకొన్నామన్నాడు.

ఈ గోష్ఠిలో నిచర్చలు చాలఉన్నత స్థాయికిచెందినవని యిట్టి గోష్ఠులు చలనచిత్రపరిశ్రమకు చాల తోడ్పడునని అన్నారు.

భారత చలనచిత్రరంగంలోని నటీనటులను ప్రస్థావించి వారు చాలఆకర్షణీయంగాఉన్నారని కళా నటనలో కూడ వారు మిన్నగా ఉన్నారని అన్నారు.

చైనాలోని ప్రఖ్యాత ఫిల్మ్ నటి మేడం చాంగ్ జాయి ఫాంగ్ తాను భారతీయతారల ప్రతిజ్ఞకుమాక్షి ఆశ్చర్యపోయానన్నది

దేశంలోసాధించిన వివిధఅభివృద్ధి పనుల్ని తెలిపే ఎన్నో డాక్యుమెంటరీలను చూపాలని చాంగ్ అన్నారు. ఈ బట్టు నిన్నరాత్రి బయలుదేరి బజారాఎల్లో రాలకు వెళ్ళింది. కడు వారి వారు పొరాయువెళ్ళి అక్కడి నుండి పెకింగ్ వెళ్ళుతారు.

కోసీప్రాజెక్టు ప్రాంతాల్లో రాష్ట్రపతి పర్యటన

శ్రద్ధతో కష్టించాలని ప్రజలకు ఉద్బోధ

సుపాల్ (బిహార్), మార్చి 23

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, యీ ఉదయం ప్రత్యేకరైలులో కేంద్రప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, (రాష్ట్ర) ముఖ్యమంత్రి శ్రీకృష్ణసిన్హా ఆర్థికమంత్రి అమృతహా నారాయణ సిన్హాలతోపాటు యిక్కడికి వచ్చారు. స్టేషన్లలో అసంఖ్యాక ప్రజాసమూహం ఆయనకు స్వాగతమిచ్చారు.

రాష్ట్రపతిగారి కోసీప్రాజెక్టు తూర్పు కట్టపెంబడి పర్యటనకు బయలుదేరారు.

నిర్మాణంలో గతసాయంత్రం రాష్ట్రపతి ప్రసాద్ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజలఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరచడానికి సహాయసహకారాలతో ఎల్లరూ సమైక్యంగా కృషి చేయాలనీ కోసీప్రాజెక్టుకోసం శ్రమించాలనీ కోరారు. పంచాయతులు, భారతసేవక సమాజ్ కృషిని ఆయన అభినందించారు కోసీప్రాజెక్టు పని అనుకున్న సమయంలోగా పూర్తి కాగలదని ఆయన ఆశించారు.

ఎన్నడో చేసిన వాగ్దానాన్ని అమలు పరిచి తానిప్పుడు కోసీప్రాజెక్టు ప్రాంతాలపర్యటనకు వచ్చానని ఆయన తెలిపారు.

ప్రజలు ఉత్సాహంతో పనిచేస్తేనైనా నిర్వహింపబడవచ్చునని ప్రజల్లో ఉత్సాహంకూడా యిబ్బడిగా ఉందనీ ప్రసాద్ అన్నారు

ఈసమావేశంలో కేంద్రప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా ప్రసంగిస్తూ కోసీప్రాజెక్టు కృషి అభినందనీయంగా జరుగుతున్నదన్నారు

బిహార్ ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సిన్హా డా॥ ప్రసాద్, శ్రీ నందాగార్లను స్వాగతించారు.

ప్రసిడెంట్ ప్రసాద్ నిన్నకూడా 12 మైళ్ళు పశ్చిమ కట్టుట్టాలు పరిశీలించారు ఆయన ఆశేకోట్లఅగి కార్మికులతో సంభాషించారుకూడా

(యు పి ఐ)

బొంబాయిమార్కెట్

బొంబాయి మార్చి 24

కాండి	164-12 0
బంగారము	92-3 0

నల్గొండ జిల్లాలో విద్యాసౌకర్యాలు

అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 23

నల్గొండజిల్లాలో ప్రభుత్వంకల్పించిన విద్యాసౌకర్యాలనుగురించి మంత్రి ఎల్లోటే ఒకప్రశ్నకు నేడుఅసెంబ్లీలో యిలా సమాధానమిచ్చారు.

రు. 117900ల ఖర్చుతో సూర్యాపేటలో ప్రభుత్వ హైస్కూలునకుభవనం నిర్మింపబడింది. స్థానికాభివృద్ధి కార్యక్రమాల స్కీముప్రకారం రు. 335000ల ఖర్చుతో 52 ప్రయివేటు పాఠశాలలకు భవనాలు నిర్మింపబడ్డాయి. దేవరకొండల్లో హాయిస్కూలు భవనంకోసం జాతీయ విస్తరణసర్వీసు బ్లాక్(నల్గొండ) వారిచే రు. 20 వేలు మంజూరయ్యాయి. మిర్యాలగూడా మిడిల్ స్కూలుభవనానికై రు. 140300 మంజూరుచేయబడ్డాయి.

న్యూయార్క్ వత్తి

న్యూయార్కు-మార్చి 23

పారంభం	33-70
ముగింపు	33-03

ఆస్తి మార్పు

చిక్కడ్‌పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయము ఎదుట బస్తీలోని A:-18-1-384 నెంబరుగల జర్మన్ డిజైన్ బిల్డింగు శ్రీమతి తారాబాయి వల్దు గోవిందరావుగారి స్వంత ఆస్తి మా ద్వారా గత ఆదివారము వేలం చేయబడి శ్రీయుత పి. నర్సింహారెడ్డి సాకీ గాలీగూడచమన్ (రెడ్డి స్ట్రేడింగ్ కంపనీ)వేర సేబారా హర్రాజు పూర్తి అయినది. బయానా ఇచ్చియున్నారు. సదరు బిల్డింగు విషయమై ఎవరికైన ఆక్షేపణ ఉన్నయెడల వారము దినము తెల్పనియెడల బాధ్యరు ఆస్తిని మాంఅఖిల రిజిస్టరీ చేయగలము.

ఇట్లు
ప్రభాత్ ల్యాండ్ & ప్రాపర్టీ ఆక్షనర్స్
(రిజిస్టర్డు గవర్నమెంటు & పబ్లిక్ వర్తర్ కట్టి. హైదరాబాదు.



ఉగాదిప్రత్యేక కానుక

పోతన, వేమనవంటి పుణ్యపురుషులు ఆనాడే కాదు,
మన మధ్యనే ఈ నాడుకూడా వున్నారు.

మహాపురుషుడు కావటానికి అవసరమయిన సంస్కార బీజాలు ప్రతిమనిషిలోనూ ఉంటాయి. కాని అవి మొలకెత్తి మానవుడు పరిపూర్ణకావడానికి కొన్ని అనుభూతులు, పరిస్థితులు అవసరమవుతాయి.

కామక్రోధాలకు లోనై పాపపురోంపిలో పడబోయే ఒక పశుహృదయం పసిపాప సంపర్కంలో ప్రేమ స్వరూపంగా ఎలా పరిణామం చెందినదీ ఈ చిత్రంలో చూడండి.

ఆప్తులని నమ్మినవాళ్ళమోసంవల్ల, అమాయకుడైన కోటయ్య అమానుషంగా తయారయాడు. పగతో రగులుతూ ప్రతీకారంకోసం పరుగులెత్తే కోటయ్యకాళ్ళకి పరశువేదివంటి పసిపాప అడ్డుపడింది. దానితో అతని జీవిత పథమే మారిపోయింది. మరుగుపడిన మానవత్వం అతనిలో మళ్ళీ తొంగిచూసింది. దానవుడుగా మారిన కోటయ్య మళ్ళీ మానవుడుగానే గాక దైవంగా మారిపోతాడు. ఆపసిపాప పసిడి నవ్వుల వెన్నెల్లో, జలజలి పలుకుల అమృతపు చిమకుల్లో, పగను మరచి పరమాత్మను దర్శించి, పుణ్యపురుషుడుగా ఎలా పరిణామం చెందాడో—

వాహినీ వారి **బంగారుపాప**

2-30 గం॥ లకు మ్యాట్నీతో ప్రారంభం | మనోజ్ఞంగా చిత్రిస్తుంది

సాగర్ ప్యారమౌంట్ మార్కండేయ
హైదరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.
విజయా రిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, SUBBARAM.